ప్రతి నిత్యం తాజా వార్తలతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేషిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక

సుఫల అక్షరం
తెలుగు దినపత్రిక సామాన్యుడి అస్త్రం
Your Ad Here.
ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి

EDITOR & PUBLISHER: 9391690609, OFFICE: 7893003409.
aksharamtsnews@gmail.com .... www.aksharamtelugudaily.com

www.aksharamtelugudaily.com
RNI NO: TELTEL/2018/75419

# సుఫల అక్షరం
సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక
SUPHALA AKSHARAM

## కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి కావాలని పాదయాత్ర

- మంథని నుంచి ఎర్రవల్లికి అభిమానుల ప్రయాణం
- ఐదు రోజుల పాటు కొనసాగిన పాదయాత్ర
- అభిమానులతో ముచ్చటించిన కేసీఆర్



02

MONDAY 05TH OCTOMBER 2026 EDITOR : SHAIK YACOOB PASHA PAGES : 12 VOLUME : 09 ISSUE : 200 COST : 3\- KHAMMAM, TELANGANA

సోమవారం 05 అక్టోబర్ , 2026 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా పేజీలు : 12 సంపుటి : 09 సంచిక :200 వెల : రూ.3/- ఖమ్మం, తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJ-GIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

# సాగునీటి ప్రాజెక్టుల పురోగతిపై ఉన్నతస్థాయి సమీక్ష

- పెండింగ్ పనులు వేగవంతం చేయాలని అధికారులకు మంత్రి ఆదేశాలు
- భూసేకరణ, పునరావాస అంశాలపై విస్తృత చర్చ
- రైతులకు సకాలంలో సాగునీరు అందించడమే లక్ష్యం
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

**నల్గొండ, అక్టోబర్ 4అక్షరం న్యూస్**

ఉమ్మడి నల్గొండ జిల్లా పరిధిలో కొనసాగుతున్న సాగునీటి ప్రాజెక్టుల పురోగతిపై రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఉన్నతస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రాజెక్టుల నిర్మాణంలో ఎదురవుతున్న సమస్యలు, పెండింగ్ పనుల స్థితిగతులు, పూర్తి చేయాల్సిన లక్ష్యాలపై అధికారులతో సమగ్రంగా చర్చించారు. రైతులకు సకాలంలో సాగునీరు అందేలా అన్ని ప్రాజెక్టులను వేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో ప్రధానంగా భూసేకరణ ప్రక్రియపై విస్తృతంగా చర్చించారు. ప్రాజెక్టుల నిర్మాణానికి అవసరమైన భూముల సేకరణలో ఎదురవుతున్న ఇబ్బందులను పరిశీలించి, పెండింగ్‌లో ఉన్న అంశాలను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. భూసేకరణ ఆలస్యం వల్ల ప్రాజెక్టుల నిర్మాణ పనులు ప్రభావితం కాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు స్పష్టం చేశారు. పునరావాసం, పునర్నిర్మాణ పరిహారానికి సంబంధించిన అంశాలు కూడా సమావేశంలో ప్రధానంగా ప్రస్తావనకు వచ్చాయి. నిర్వాసితులకు చెల్లించాల్సిన పరిహారాన్ని నిబంధనల ప్రకారం వేగంగా అందించాలని, వారి సమస్యలను మానవీయ దృక్పథంతో పరిష్కరించాలని ఉత్తమ్ కుమార్ రెడ్డి సూచించారు. ప్రాజెక్టుల అభివృద్ధితో పాటు ప్రజల ప్రయోజనాలు కూడా సమానంగా పరిరక్షించబడాలని పేర్కొన్నారు.

మిగతా 2 లో




# భారతీయ ఔషధ కర్మాగారంపై భీకర దాడి

- సుమీలో భారీ విధ్వంసం
- ఒకరి మృతి.. పలువురికి గాయాలు
- వందల కోట్ల నష్టం అంచనా

**సుమీ, అక్టోబర్ 4 అక్షరం న్యూస్**

రష్యాఉక్రెయిన్ యుద్ధం మరింత తీవ్ర రూపం దాల్చుతున్న నేపథ్యంలో ఉక్రెయిన్‌లో కార్యకలాపాలు నిర్వహిస్తున్న భారతీయ సంస్థకు చెందిన ఔషధ తయారీ కేంద్రంపై భీకర దాడి జరిగింది. సుమీ నగరంలో ఉన్న కుసుమ్ గ్రూప్ ఔషధ కర్మాగారాన్ని లక్ష్యంగా చేసుకుని రష్యా డ్రోన్లు దాడి చేయడంతో ఒకరు మృతిచెందగా, పలువురు గాయపడ్డారు. కర్మాగారంలోని ప్రధాన నిర్మాణం దాదాపు పూర్తిగా ధ్వంసమైందని స్థానిక అధికారులు తెలిపారు. దాడి జరిగిన ప్రాంతం నుంచి భారీగా పొగలు ఎగసిపడిన దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో విస్తృతంగా ప్రచారం పొందుతున్నాయి. సహాయక బృందాలు ఘటనాస్థలికి చేరుకుని శిథిలాల తొలగింపు పనులు చేపట్టాయి. గాయపడిన వారిని సమీప వైద్యశాలలకు తరలించి చికిత్స అందిస్తున్నారు. కొందరి పరిస్థితి విషమంగా ఉండటంతో మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని అధికారులు వెల్లడించారు.



మిగతా 2 లో

## యువత ఉద్యోగార్థులు కాదు.. ఉద్యోగ కల్పనదారులు కావాలి

**హైదరాబాద్, అక్టోబర్ 4**

**అక్షరం న్యూస్**

యువత కేవలం ఉద్యోగాల కోసం ఎదురుచూసే ఉద్యోగార్థులుగా కాకుండా, పదిమందికి ఉపాధి కల్పించే ఉద్యోగ కల్పనదారులుగా ఎదగాలని మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు పిలుపునిచ్చారు. ఆదివారం హైదరాబాద్‌లోని ఫిలింనగర్ కల్చరల్ సెంటర్‌లో నిర్వహించిన కర్నూలు సిల్వర్ జూబిలీ డిగ్రీ కళాశాల 2026 వార్షికోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. క్రమశిక్షణ, నైతిక విలువలకు నిలయంగా పేరుగాంచిన ఈ విద్యాసంస్థ ఎందరో మేధావులను దేశానికి అందించిందని పేర్కొన్నారు. ఈ కళాశాలలో చదువుకున్న అనేక మంది విద్యార్థులు దేశ విదేశాల్లో ఉన్నత స్థానాలను అధిరోహించడం గర్వకారణమని వెంకయ్య నాయుడు అన్నారు. విద్యతో పాటు వ్యక్తిత్వ వికాసం, విలువలు, క్రమశిక్షణను అందించిన ఈ విద్యాసంస్థ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విద్యారంగానికి అందించిన గొప్ప కానుకగా నిలిచిందని కొనియాడారు. విద్యార్థుల భవిష్యత్ నిర్మాణంలో విద్యాసంస్థల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు.

- క్రమశిక్షణ, నైతికత విజయానికి పునాది
- విద్యకు సామాజిక బాధ్యత కావాలి
- కర్నూలు కళాశాల వార్షికోత్సవంలో వెంకయ్య నాయుడు




మిగతా 2 లో

## రోడ్డు ప్రమాద బాధిత కుటుంబాలకు అండగా మంత్రి పొంగులేటి

**ఖమ్మం రూరల్, అక్టోబర్ 4 అక్షరం న్యూస్**

- కామంచికల్‌లో పరామర్శ.. ఆర్థిక సాయం
- గాయపడిన కూలీలకు కూడా సహాయం
- తీర్థాలలో మూడు కుటుంబాలను ఓదార్చిన మంత్రి



మిగతా 2 లో

ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన బాధిత కుటుంబాలకు రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అండగా నిలిచారు. ఖమ్మం రూరల్ మండలంలోని కామంచికల్ గ్రామంలో ప్రమాదంలో మృతిచెందిన దొంతుసరుపు భారతమ్మ నివాసానికి వెళ్లిన మంత్రి, ఆమె చిత్రపటానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వ్యవసాయ కూలి పనులకు వెళ్లి తిరిగి వస్తున్న సమయంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో భారతమ్మ మృతిచెందగా, పలువురు కూలీలు గాయపడిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా భారతమ్మ కుటుంబ సభ్యులకు మంత్రి రూ.25 వేల ఆర్థిక సహాయం అందజేశారు. అలాగే ప్రమాదంలో గాయపడిన మరో 11 మంది కూలీలకు రూ.5 వేల చొప్పున ఆర్థిక సహాయం అందించి పరామర్శించారు.బాధిత కుటుంబాలకు భవిష్యత్తులో కూడా తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని మంత్రి హామీ ఇచ్చారు. కష్టకాలంలో కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని సూచిస్తూ వారికి భరోసా కల్పించారు. అనంతరం తీర్థాల గ్రామంలో ఇటీవల వివిధ కారణాలతో మృతిచెందిన బానోత్ శాంత, ఎస్.కె. అశ్వాన్, శీతల నాగరాజు కుటుంబాలను మంత్రి పరామర్శించారు. వారి నివాసాలకు వెళ్లి చిత్రపటాల వద్ద నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు.

# నీటి పొదుపే.. భావితరాలకు భరోసా

- అడుగంటుతున్న భూగర్భ జలాలు...
- నీటి వృథాకు అడ్డుకట్ట వేయాలి

**సూర్యాపేట/నేరేడుచర్ల, అక్టోబర్ 4: అక్షరం న్యూస్**




నేరేడుచర్ల పట్టణ ప్రజలు నీటిని పొదుపుగా వినియోగించి, ప్రతి నీటి బొట్టును కాపాడాలని ఆదివారం మున్సిపల్ కమిషనర్ చెన్నబోయిన నాగరాజు కోరారు. భూగర్భ జలాలు అడుగంటుతున్న నేపథ్యంలో పట్టణ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.మిషన్ భగీరథ ద్వారా సరఫరా అవుతున్న తాగునీటిని అవసరమైన మేరకే వినియోగించాలని, ప్రతి ఇంటి నల్లాకు తప్పనిసరిగా కుళాయిలు బిగించుకోవాలని తెలిపారు. నీటిని రోడ్లు, కాలువల్లోకి వృథాగా వదలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నీటిని ఇష్టానుసారంగా వృథా చేస్తే మున్సిపాలిటీ తరఫున కఠిన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ప్రతి ఇంట్లో వర్షపు నీటి ఇంకుడు గుంత ఏర్పాటు చేసుకోవాలని కోరారు. “నీటిని కాపాడుకుందాం.. భావితరాలకు భరోసా ఇద్దాం” అని కమిషనర్ పిలుపునిచ్చారు.

# రాజుపేట బ్రిడ్జి వద్ద వెంటనే డైవర్షన్ ఏర్పాటు చేయాలి

ప్రమాదాలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలి

కొత్త వంతెన పనులు వేగవంతం చేయాలి: మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు

**ములకలపల్లి, అక్టోబరు 4:**



పాల్వంచ నుంచి దమ్మపేట, మండలపల్లి వెళ్లే ప్రధాన రహదారిపై రాజుపేట వద్ద కూలిపోయిన బ్రిడ్జి స్థానంలో తక్షణమే సైడ్ డైవర్షన్ రోడ్డు ఏర్పాటు చేయాలని అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు తాటి వెంకటేశ్వర్లు అధికారులను డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం సమీపంలో నిన్న జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందడం తీవ్ర విచారకరమన్నారు. బ్రిడ్జి కూలిపోవడంతో నిత్యం రాకపోకలు సాగించే ప్రయాణికులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, సరైన ప్రత్యామ్నాయ మార్గం లేకపోవడంతో వరుస ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఇకపై ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఉండేందుకు రాజుపేట బ్రిడ్జి వద్ద పటిష్ఠమైన తాత్కాలిక డైవర్షన్‌ను వెంటనే సిద్ధం చేయాలని సూచించారు. ప్రజల ప్రాణభద్రతను దృష్టిలో ఉంచుకుని అధికారులు క్షేత్రస్థాయిలో తక్షణ చర్యలు చేపట్టాలని, అలాగే కూలిన వంతెన స్థానంలో శాశ్వత పరిష్కారంగా నూతన బ్రిడ్జి నిర్మాణ పనులను యుద్ధప్రాతిపదికన ప్రారంభించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

మొదటిపేజీ తరువాయి

# యువత ఉద్యోగార్థులు కాదు.. ఉద్యోగ కల్పనదారులు కావాలి

ఏ రంగంలోనైనా శాశ్వత విజయాన్ని సాధించాలంటే ఓర్పు, దీక్ష, నిరంతర కృషి అవసరమని ఆయన సూచించారు. కష్టపడకుండా విజయాలు సాధించాలనే ఆలోచన సరైనది కాదని, జీవితంలో ఉన్నత శిఖరాలను చేరుకోవాలంటే లక్ష్యసాధన కోసం నిరంతరం శ్రమించాల్సిందేనని విద్యార్థులకు సూచించారు. యువత తమ సామర్థ్యాలను గుర్తించి కొత్త అవకాశాలను సృష్టించే దిశగా ముందుకు సాగాలని అన్నారు. ప్రస్తుత విద్యా వ్యవస్థలో పరిశ్రమల అవసరాలకు, విద్యాసంస్థల్లో బోధించే పాఠ్యాంశాలకు మధ్య ఉన్న అంతరాన్ని తగ్గించాల్సిన అవసరం ఉందని వెంకయ్య నాయుడు పేర్కొన్నారు. విద్యార్థులు విద్య పూర్తి చేసిన తర్వాత ఉపాధి అవకాశాలు సులభంగా పొందేలా పాఠ్యాంశాలను కాలానుగుణంగా రూపొందించాలని సూచించారు. విద్య కేవలం పుస్తకాలకే పరిమితం కాకుండా జీవిత నైపుణ్యాలను పెంపొందించేలా ఉండాలని అభిప్రాయపడ్డారు. ఉపాధ్యాయుల పాత్రపై కూడా ఆయన ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఉపాధ్యాయులు కేవలం పాఠాలు బోధించే వారిగానే కాకుండా విద్యార్థుల జీవితాలను తీర్చిదిద్దే మార్గదర్శకులుగా ఉండాలని సూచించారు. విద్యార్థుల్లో నైతిక విలువలు, సామాజిక బాధ్యత, నాయకత్వ లక్షణాలను పెంపొందించేందుకు కృషి చేయాలని అన్నారు. మంచి గురువులే మంచి పౌరులను తయారు చేస్తారని పేర్కొన్నారు. సమాజంలో చదువుకున్న ప్రతి ఒక్కరూ తమ సామాజిక బాధ్యతను గుర్తించాలని వెంకయ్య నాయుడు పిలుపునిచ్చారు. కేవలం సంపాదన ఒక్కటే జీవిత లక్ష్యం కాకూడదని, తాము నివసించే సమాజానికి, దేశానికి ఏమి తిరిగి ఇస్తున్నామనే ఆలోచన ప్రతి యువకుడిలో ఉండాలని అన్నారు. విద్య, విలువలు, సామాజిక బాధ్యత కలిసినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందని పేర్కొంటూ యువత దేశ నిర్మాణంలో కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు.

మొదటిపేజీ తరువాయి

## కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి కావాలని పాదయాత్ర

**ఎర్రవల్లి, అక్టోబర్ 4 అక్షరం న్యూస్**

మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తిరిగి ముఖ్యమంత్రి కావాలని ఆకాంక్షిస్తూ ముగ్గురు అభిమానులు చేపట్టిన పాదయాత్ర ఆదివారం ఎర్రవల్లిలో ముగిసింది. పెద్దపల్లి జిల్లా మంథని ప్రాంతానికి చెందిన బెన్నిపాల్, బూర్ల వెంకటేశ్, కొండ వెంకటేశ్ ఐదు రోజుల పాటు పాదయాత్ర నిర్వహించి కేసీఆర్ నివాసానికి చేరుకున్నారు. పాదయాత్ర అనంతరం ఎర్రవల్లిలోని నివాసంలో కేసీఆర్‌ను కలిసిన అభిమానులు తమ ఆకాంక్షలను వెల్లడించారు. రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు మరింత వేగంగా కొనసాగాలంటే కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి కావాల్సిన అవసరం ఉందని వారు అభిప్రాయపడ్డారు.యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాల కల్పనలో గత ప్రభుత్వ హయాంలో చేపట్టిన కార్యక్రమాలను ప్రస్తావించిన అభిమానులు, రాష్ట్ర అభివృద్ధి మళ్లీ గాడిలో పడాలంటే కేసీఆర్ నాయకత్వం అవసరమని పేర్కొన్నారు. రాష్ట్రంలో వివిధ రంగాల అభివృద్ధికి ఆయన నాయకత్వం దోహదపడుతుందని అభిప్రాయపడ్డారు. ఎర్రవల్లికి చేరుకున్న ముగ్గురు అభిమానులను కేసీఆర్ ఆప్యాయంగా పలకరించారు. వారి పాదయాత్ర గురించి అడిగి తెలుసుకుని కొంతసేపు ముచ్చటించారు. పాదయాత్రలో ఎదురైన అనుభవాలను అభిమానులు కేసీఆర్‌కు వివరించారు. అభిమానుల అభిమానం, ఆదరణ పట్ల కేసీఆర్ కృతజ్ఞతలు తెలిపినట్లు సమాచారం. రాష్ట్రంలోని పలు ప్రాంతాల నుంచి పార్టీ కార్యకర్తలు, అభిమానులు తరచూ ఎర్రవల్లికి వచ్చి ఆయనను కలుస్తున్న విషయం తెలిసిందే. ఈ సందర్భంగా అక్కడికి చేరుకున్న పలువురు నాయకులు, కార్యకర్తలు కూడా అభిమానులను అభినందించారు. కేసీఆర్‌ను కలిసిన అనంతరం ముగ్గురు అభిమానులు తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు.

# కాంట్రాక్ట్ కార్మికులకు మూడు నెలలుగా వేతనాలు బకాయి

పీఎఫ్ సొమ్ము సకాలంలో జమ చేయడం లేదని సీఐటీయూ అనుబంధ యూనియన్ ఆరోపణ

**జ్యోతినగర్, ఎన్టీపీసీ అక్టోబర్ 4 పెద్దపల్లి జిల్లా**

**అక్షరం న్యూస్ :**

ఎన్టీపీసీ రామగుండం స్టేజ్-1, 2, 3 ప్లాంట్ల ఆపరేషన్ విభాగంలో ఎంఎస్ చైతన్య భారతి ఎస్‌సీ ఎల్‌సీసీఎస్ లిమిటెడ్ కాంట్రాక్టర్ కాశీపేట లింగయ్య వద్ద పనిచేస్తున్న సుమారు 35 మంది కాంట్రాక్ట్ ఆపరేటర్లకు మూడు నెలలుగా వేతనాలు చెల్లించకపోవడంతో పాటు, పీఎఫ్ సొమ్మును సకాలంలో ఖాతాల్లో జమ చేయడం లేదని సీఐటీయూ అనుబంధ రామగుండం ఇండస్ట్రియల్ వర్కర్స్ యూనియన్ ఆరోపించింది. ఈ సమస్యలపై యూనియన్ ఆధ్వర్యంలో ఎన్టీపీసీ ఏజీఎం (ఆపరేషన్), హెచ్‌ఆర్ ఏజీఎంకు మెమొరాండం సమర్పించారు.యూనియన్ ప్రధాన కార్యదర్శి గీట్ల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. సదరు కాంట్రాక్టర్ వద్ద సుమారు 35 మంది కాంట్రాక్ట్ ఆపరేటర్లు గత ఏడాదిన్నరగా ప్లాంట్ ఆపరేషన్స్‌ను సజావుగా కొనసాగించేందుకు విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. అయితే 2026 జూలై, ఆగస్టు, సెప్టెంబర్ నెలలకు సంబంధించిన వేతనాలు ఇప్పటికీ చెల్లించలేదని పేర్కొన్నారు.గతంలోనూ వేతనాల చెల్లింపులో జాప్యం జరగడంతో ఎన్టీపీసీ అదనపు జనరల్ మేనేజర్ (ఆపరేషన్)కు యూనియన్ తరఫున వినతిపత్రం అందించామని, యాజమాన్యం చొరవతో అప్పటి బకాయిలు చెల్లించారని తెలిపారు. అయినప్పటికీ కాంట్రాక్టర్ మళ్లీ వేతనాల చెల్లింపులో జాప్యం చేస్తున్నారని ఆరోపించారు. కార్మికుల పీఎఫ్ సొమ్మును కూడా సకాలంలో ఖాతాల్లో జమ చేయడం లేదని, దీంతో కార్మికులు పీఎఫ్ ద్వారా పొందాల్సిన వైద్య సదుపాయాలు, రుణాలు, ఇతర ప్రయోజనాలు పొందడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని లక్ష్మారెడ్డి తెలిపారు. కాంట్రాక్టర్ వ్యవహారంపై ఎన్టీపీసీ నిబంధనల మేరకు చర్యలు తీసుకుని, కార్మికులకు రావాల్సిన మూడు నెలల వేతనాలు, పీఎఫ్ బకాయిలను వెంటనే చెల్లించేలా చర్యలు తీసుకోవాలని యాజమాన్యాన్ని కోరారు. కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో జాప్యం జరిగితే ఇబ్బందులు మరింత తీవ్రమయ్యే అవకాశం ఉందని యూనియన్ నాయకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో యూనియన్ ఉపాధ్యక్షులు దండ రాఘవరెడ్డి, కే. పురుషోత్తం, కార్యదర్శి బీ. అశోక్, మణిరాజు, హరీష్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# నరసయ్యగూడెంలో సంక్షేమానికి స్మార్ట్ కార్డు

- స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

**సూర్యాపేట/నేరేడుచర్ల, అక్టోబర్ 4: అక్షరం న్యూస్**

నేరేడుచర్ల మున్సిపాలిటీ 5వ వార్డు నరసయ్యగూడెంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ ఆదివారం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ కొణతం చిన వెంకటరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై లబ్ధిదారులకు కార్డులు అందజేశారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన ప్రతి కుటుంబానికి నెలకు 6 కిలోల సన్నబియ్యం అందిస్తోందన్నారు. స్థానిక మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సహకారంతో సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువ చేస్తున్నామని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.కార్యక్రమంలో కౌన్సిలర్ నన్నెపంగ శ్రీనివాస్, కోఆప్షన్ సభ్యుడు అలక శ్రవణ్‌రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తాళ్ల సురేష్‌రెడ్డి, రేషన్ డీలర్లు గెల్లి లక్ష్మీనరసింహారావు, కరణం పాండయ్య, సట్టు భరత్, వార్డు ప్రజలు పాల్గొన్నారు.



మొదటిపేజీ తరువాయి

# భారతీయ ఔషధ కర్మాగారంపై భీకర దాడి

ప్రాథమిక అంచనాల ప్రకారం ఈ దాడి వల్ల సుమారు నాలుగు వందల కోట్ల రూపాయల మేర నష్టం వాటిల్లినట్లు సమాచారం. ఉత్పత్తి విభాగాలు, యంత్రాలు, నిల్వ కేంద్రాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. దీంతో కర్మాగార కార్యకలాపాలు పూర్తిగా నిలిచిపోయాయి. రెండేళ్లకు పైగా యుద్ధ పరిస్థితులు కొనసాగుతున్నప్పటికీ ఈ కేంద్రం నిరంతరాయంగా ఉత్పత్తి నిర్వహించడం విశేషం. భారతీయ వ్యాపారవేత్త రాజీవ్ గుప్తా ఆధ్వర్యంలో కుసుమ్ గ్రూప్ కార్యకలాపాలు సాగుతున్నాయి. 1994లో భారతీయ ఔషధాలను ఉక్రెయిన్‌కు సరఫరా చేసే సంస్థగా ప్రారంభమైన ఈ సంస్థ, అనంతరం సొంత ఉత్పత్తులను మార్కెట్లో ప్రవేశపెట్టింది. 2009లో సుమీ నగరంలో తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేసి స్థానికంగా ఔషధ ఉత్పత్తిని ప్రారంభించింది.ప్రస్తుతం ఈ సంస్థ ఉక్రెయిన్‌తో పాటు ఉజ్బెకిస్థాన్, కజకిస్థాన్ సహా తొమ్మిదికి పైగా దేశాలకు యాభై రకాల సాధారణ ఔషధాలను సరఫరా చేస్తోంది. ఉక్రెయిన్ ఔషధ రంగంలో ప్రముఖ స్థానాన్ని సంపాదించిన ఈ సంస్థపై జరిగిన దాడి అంతర్జాతీయ వాణిజ్య వర్గాల్లో ఆందోళన కలిగిస్తోంది. మరోవైపు రష్యా ఇటీవలి కాలంలో తక్కువ వ్యయంతో తయారయ్యే వేగవంతమైన డ్రోన్లతో ఉక్రెయిన్‌పై వరుస దాడులు కొనసాగిస్తోంది. ఈ డ్రోన్లను అడ్డుకోవడం ఉక్రెయిన్ వైమానిక రక్షణ వ్యవస్థలకు సవాలుగా మారింది. అదే సమయంలో ఉక్రెయిన్ కూడా స్వదేశీ సాంకేతికతతో అభివృద్ధి చేసిన కొత్త బాలిస్టిక్ క్షిపణిని ఇటీవల విజయవంతంగా ప్రయోగించినట్లు ప్రకటించడంతో యుద్ధ పరిస్థితులు మరింత ఉద్రిక్తంగా మారుతున్నాయి.

మొదటిపేజీ తరువాయి

# సాగునీటి ప్రాజెక్టుల పురోగతిపై ఉన్నతస్థాయి సమీక్ష

పునరావాసం, పునర్నిర్మాణ పరిహారానికి సంబంధించిన అంశాలు కూడా సమావేశంలో ప్రధానంగా ప్రస్తావనకు వచ్చాయి. నిర్వాసితులకు చెల్లించాల్సిన పరిహారాన్ని నిబంధనల ప్రకారం వేగంగా అందించాలని, వారి సమస్యలను మానవీయ దృక్పథంతో పరిష్కరించాలని ఉత్తమ్ కుమార్ రెడ్డి సూచించారు. ప్రాజెక్టుల అభివృద్ధితో పాటు ప్రజల ప్రయోజనాలు కూడా సమానంగా పరిరక్షించబడాలని పేర్కొన్నారు. అటవీ శాఖ అనుమతులకు సంబంధించిన పెండింగ్ అంశాలను కూడా సమీక్షించారు. వివిధ ప్రాజెక్టులకు అవసరమైన అనుమతులు త్వరగా పొందేందుకు శాఖల మధ్య సమన్వయం పెంచాలని అధికారులకు సూచించారు. పరిపాలనా, సాంకేతిక అనుమతుల ప్రక్రియలో జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం సాగునీటి ప్రాజెక్టులకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి తెలిపారు. ప్రాజెక్టులు పూర్తయితే వేలాది ఎకరాలకు సాగునీరు అందడంతో పాటు రైతుల ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుందని పేర్కొన్నారు. నిర్ణీత గడువుల్లో పనులు పూర్తి చేసి ప్రజలకు ఫలితాలు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. ఈ సమీక్ష సమావేశంలో పార్లమెంట్ సభ్యుడు కుందూరు రఘువీర్ రెడ్డి, శాసన మండలి సభ్యుడు శంకర్ నాయక్, ప్రభుత్వ విప్‌లు, ఉమ్మడి నల్గొండ జిల్లా పరిధిలోని ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్లు, నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ప్రాజెక్టుల పురోగతిని నిరంతరం పర్యవేక్షిస్తూ పనులు వేగవంతం చేయాలని సమావేశంలో నిర్ణయించారు.

# తూడూరు శ్రీనివాస్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే నివాళి

**జ్యోతి నగర్, ఎన్టిపిసి అక్టోబర్ 4: పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:**

గ్రామపంచాయతీ కార్మికుల హక్కులు, వేతనాల పెంపు కోసం తూడూరు శ్రీనివాస్ చేసిన పోరాటాలను కొనసాగించడమే ఆయనకు అందించే నిజమైన నివాళి అని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎర్రవెల్లి ముత్యంరావు అన్నారు. ఎగ్లాస్పూర్ గ్రామంలో తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) జిల్లా నాయకుడు తూడూరు శ్రీనివాస్ ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆదివారం స్మారక స్థూపాన్ని ఆవిష్కరించారు.గ్రామ సర్పంచ్ జూపాక మమతతో కలిసి ఎర్రవెల్లి ముత్యంరావు స్మారక స్థూపాన్ని ఆవిష్కరించారు. అనంతరం సీపెల్లి రవీందర్ అధ్యక్షతన నిర్వహించిన సంస్మరణ సభలో ముత్యంరావు మాట్లాడుతూ.. ఎగ్లాస్పూర్ గ్రామంలో కారోబార్‌గా పనిచేసిన తూడూరు శ్రీనివాస్ గ్రామపంచాయతీ కార్మికుల వేతనాల పెంపు కోసం నిరంతరం పోరాడారని తెలిపారు. మండల నాయకుడిగా, అనంతరం గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బాధ్యతలు నిర్వహించారని పేర్కొన్నారు. పేద కుటుంబంలో జన్మించిన శ్రీనివాస్ సుమారు 20 నుంచి 25 ఏళ్లపాటు గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్, సీఐటీయూ నాయకుడిగా పనిచేశారని ముత్యంరావు తెలిపారు. ఆశా, అంగన్‌వాడీతో పాటు వివిధ రంగాల కార్మికుల సమస్యలపై నిర్వహించిన పోరాటాలకు ఆయన సహకారం అందించేవారని గుర్తుచేశారు. అనారోగ్యంతో ఆయన మృతి చెందడం కార్మిక ఉద్యమానికి, ఆయన కుటుంబానికి తీరని లోటని అన్నారు. స్మారక స్థూపం ఏర్పాటు చేయడం ద్వారా ఆయన చేసిన పోరాటాలు భవిష్యత్ తరాలకు గుర్తుండిపోతాయని పేర్కొన్నారు.సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ జిల్లా కార్యదర్శి జూపాక శ్రీనివాస్ మాట్లాడుతూ.. తూడూరు శ్రీనివాస్ అంచెలంచెలుగా సీఐటీయూ నాయకుడిగా ఎదిగి, చివరి వరకు ఎర్రజెండాను వీడలేదన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు ఎం. రామాచారి, ఎన్. బిక్షపతి, జి. జ్యోతి, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి. కాజా, ఉపసర్పంచ్ లగిశెట్టి రాకేష్, మండల కన్వీనర్ తమ్మినవేని శంకర్, మాజీ సర్పంచులు తీగుట్ల రాములు, గంగాధర రాములు, సీఐటీయూ నాయకులు దొంతుల పోచం, రాయబోసు, పెంద్రు మల్లారెడ్డి, గీట్ల లక్ష్మారెడ్డి, కతెర మల్ల రాజలింగు, రాజేష్, చిత్తరి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఎంటీవో కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

**జ్యోతి నగర్ ఎన్టిపిసి అక్టోబర్ 4 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

రామగుండం పోలీస్ కమిషనరేట్ ప్రధాన కార్యాలయంలోని ఎంటీవో (మోటార్ ట్రాన్స్‌పోర్ట్ ఆర్గనైజేషన్) కార్యాలయాన్ని పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఎంటీవో కార్యాలయ పరిసరాలను పరిశీలించిన పోలీస్ కమిషనర్, పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సిబ్బందికి సూచించారు. కార్యాలయ ఆవరణ,పోలీసు వాహనాల పార్కింగ్ ప్రాంతం,సిబ్బంది విశ్రాంతి బ్యారక్‌లను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా, క్రమబద్ధంగా ఉంచాలని ఆదేశించారు. విధుల్లో ఉన్న సిబ్బంది క్రమశిక్షణతో, బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని, ప్రభుత్వ వాహనాల నిర్వహణ, సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.కార్యాలయ నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు ఉండకూడదని, పరిశుభ్రమైన మరియు క్రమబద్ధమైన వాతావరణం పోలీసు సేవల నాణ్యత, సామర్థ్యాన్ని మరింత మెరుగుపరుస్తుందని పోలీస్ కమిషనర్ తెలిపారు.



# నల్లముడి పాండవుల గుట్టను పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతాం





**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ ములకలపల్లి /అక్టోబర్ 4/ అక్షరం న్యూస్:**

మండల పరిధిలోని నల్లముడి గ్రామ సమీపంలో గల చారిత్రక, పురాతన పాండవుల గుట్టను సమగ్రంగా అభివృద్ధి చేసి పూర్వ వైభవం తీసుకువస్తామని అశ్వారావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ పేర్కొన్నారు. ఆదివారం నాడు ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం దంతెవాడ ఎమ్మెల్యే సోదరులు సత్యనారాయణ కర్మ ఆధ్వర్యంలో వచ్చిన ప్రత్యేక బృందంతో కలిసి ఎమ్మెల్యే ఈ ప్రాంతాన్ని క్షేత్రస్థాయిలో సందర్శించి, పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారే ఆదినారాయణ మాట్లాడుతూ, పాండవుల గుట్ట ప్రాంతానికి ఎంతో విశిష్టమైన చారిత్రక నేపథ్యం ఉందని గుర్తుచేశారు. ఇక్కడి పురాతన ఆలయాలు, చారిత్రక ఆనవాళ్లను పరిరక్షించడంతో పాటు వాటి విశిష్టతను భావితరాలకు తెలియజేయాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. పురాతన కట్టడాల పరిరక్షణకు ప్రభుత్వ సహకారం తీసుకుంటామని, ఈ ప్రాంతాన్ని ప్రముఖ చారిత్రక, ఆధ్యాత్మిక, పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు సమగ్ర ప్రణాళికలు రూపొందించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని స్పష్టం చేశారు.

**పర్యాటక కేంద్రంగా మార్చాలని ప్రజల ఆకాంక్ష:**

పాండవుల గుట్టపై పూర్వకాలంలో రాజులు నివసించిన అనేక ఆనవాళ్లు నేటికీ దర్శనమిస్తాయి. చుట్టూ దట్టమైన అటవీ ప్రాంతం, ఆహ్లాదకరమైన వాతావరణం పర్యాటకులను విశేషంగా ఆకట్టుకుంటాయి. గుట్ట పైభాగం నుంచి నిరంతరం స్వచ్ఛమైన నీటి ప్రవాహం జాలువారుతుండటం ఇక్కడి ప్రత్యేకత. ఆ నీటి ఊట ఎక్కడి నుంచి వస్తుందనేది ఇప్పటికీ అంతుచిక్కని రహస్యంగా ఉంది. గతంలో జిల్లా కలెక్టర్ సైతం ఈ ప్రాంతాన్ని సందర్శించి పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారని, ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు చొరవ చూపి తమ చిరకాల వాంఛను నెరవేర్చాలని మండల ప్రజలు, పర్యాటక ప్రియులు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు బత్తుల అంజి, ములకలపల్లి మండల అధ్యక్షులు ఎండి. జహీరుద్దీన్, కారం సుధీర్, సేవాదళ్ మండల నాయకులు గాడి తిరుపతిరెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు, గ్రామ కమిటీ అధ్యక్షులు, పార్టీ కార్యకర్తలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సంస్థాగత మంత్రి మధుకర్ జీని కలిసిన బిజెపి రాష్ట్ర నేతలు సోమారపు లావణ్య అరుణ్

**జ్యోతి నగర్ ఎన్టిపిసి అక్టోబర్ 4 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

: తెలంగాణ రాష్ట్ర సంస్థాగత మంత్రి మధుకర్ జీని బీజేపీ రాష్ట్ర నాయకురాలు సోమారపు లావణ్య, అరుణ్ కుమార్ ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పార్టీ సంస్థాగత అంశాలు, రామగుండం నియోజకవర్గంలో పార్టీ కార్యక్రమాలు, కార్యకర్తల సమన్వయం తదితర విషయాలపై మధుకర్ జీతో చర్చించారు. పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయడం, కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ ప్రజా సమస్యలపై నిరంతరం కార్యక్రమాలు నిర్వహించడం వంటి అంశాలపై ఈ భేటీలో చర్చ జరిగినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మధుకర్ జీని సాదరంగా కలిసి పుష్పగుచ్ఛంతో మర్యాదపూర్వకంగా అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు తదితరులు పాలొగొన్నారు.



# గిరిజన వృద్ధ దంపతులకు న్యాయం చేయాలి

**దాడిచేసిన వారిని కఠినంగా శిక్షించాలి...**

**టి జి ఎస్ జిల్లా నాయకుడు వాంకుడోతు వీరు నాయక్**

**దాడి చేసిన వారిపై అట్రాసిటీ కేసు నమోదు చేయాలి...**

**టిజిఎస్ నాయకులు**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /ములకలపల్లి /అక్టోబర్ 4 /అక్షరం న్యూస్:**

మండల కేంద్రంలోని సుందరయ్య నగర్ కాలనీ లో నివాసం ఉంటున్న గిరిజన వృద్ధ దంపతులు మడకం రాజులు, భద్రమ్మ ల ఇంటి స్థలాన్ని అక్రమించాలని చూస్తున్న గిరిజనేతరులు, కుమారి, తన్నీరు శ్రీకాంత్, యలమంచిలి సునీల్, తన్నీరు రాములు, రాణి లపై చర్యలు తీసుకోని గిరిజన వృద్ధ దంపతులను న్యాయం చేయాలని సుందరయ్య నగర్ గిరిజన నాయకులు డిమాండ్ చేసారు. ఆదివారం మండల కేంద్రంలోని సుందరయ్య నగర్ లో బాధిత వృద్ధ దంపతులతో కలిసి స్థానిక గిరిజన మహిళలు శ్యామల, కాంతమ్మ, గడ్డం లలిత, పూనేం లక్ష్మి, ధారా ప్రవల్లిక, నీలం నాగేష్, ధారా బాలరాజు, ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గిరిజన వృద్ధ దంపతుల దిన పరిస్థితిని చూసిన స్థానిక ప్రజాప్రతినిధులు,స్థానిక ఎమ్మెల్యే గారు, ఐటిడిఎ ద్వారా వృద్ధ దంపతులకు ఇందిరమ్మ ఇంటిని మంజూరు చేయించారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణం చేస్తున్న క్రమంలో పక్కనే స్థలంలో ఉన్న కుమారి, మరియు శ్రీకాంత్, యలమంచిలి సునీల్ కుమార్ లు ఈ నెల 2వ తేదీన ఇందిరమ్మ ఇంటి నిర్మాణాన్ని అడ్డుకొని గిరిజన వృద్ధ దంపతులను కులం పేరుతో దూషించి దాడి చేశారు. ఈ విషయమై అదేరోజు బాధితులు ములకలపల్లి పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేసారు. స్థానిక ఎస్సై సంఘటన స్థలానికి వచ్చి హద్దులు చూపించి, వెళ్లారు. పోలీసులు తెలిపిన ప్రకారం మరల ఈ రోజు ఇంటి నిర్మాణ



పనులు చేస్తున్న సమయంలో వారు వచ్చి అడ్డుకోవడం తోపాటు మడకం రాజులు పై దౌర్జన్యం చేస్తుండగా పక్కనే ఉన్న వార్డు మెంబర్ అయిన వీరు నాయక్ వచ్చి ఏమైనా ఉంటే మాట్లాడుకోవాలి అని చెప్పడంతో వీరు నాయక్ ను కులం పేరు తో దూషించి పై ముగ్గురు కలిసి దాడి చేశారు. అలాగే పక్కనే ఉన్న గిరిజనులు తెల్లం శ్యామల, కాంతమ్మ లను, కులం పేరుతో దూషిస్తూ, భయబ్రాంతులకు గురిచేస్తున్నారు. గిరిజన వృద్ధ దంపతుల ఇంటి స్థలాన్ని అక్రమించాలని చూస్తున్న వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోని, గిరిజనులు అయిన శ్యామల, కాంతమ్మ, వీరు నాయక్ ని కులం పేరుతో దూషించి దాడి చేసి గాయ పరిచిన , సునీల్, కుమారి , శ్రీకాంత్, రాములు, రాణి ల పై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ విషయమై పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్, కు మరియు స్థానిక పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేయడం జరిగింది.స్థానిక అధికారులు స్పందించి గిరిజన వృద్ధ దంపతులకు న్యాయం చెయ్యాలి అని డిమాండ్ చేసారు.

# భక్తిశ్రద్ధలతో విష్ణు సహస్రనామ పారాయణం

**శ్రీ కోదండ రామాలయంలో ఆధ్యాత్మిక శోభ**

**సూర్యాపేట/నేరేడుచర్ల, సెప్టెంబర్ 4: అక్షరం న్యూస్**

నేరేడుచర్ల శ్రీ కోదండ రామాలయంలో ఆదివారం ప్రణవధామం ఆధ్యాత్మిక సేవా పీఠం ఆధ్వర్యంలో విష్ణు సహస్రనామ పారాయణం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. పీఠం అధ్యక్షుడు శ్యామలరావు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి సామూహిక పారాయణాన్ని ప్రారంభించారు. నేరేడుచర్లతో పాటు మిర్యాలగూడ, సూర్యాపేట, గరిడేపల్లి, హుజూర్‌నగర్, కోదాడ ప్రాంతాల నుంచి మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి మూడుసార్లు విష్ణు సహస్రనామ పారాయణం చేశారు. దీంతో ఆలయ ప్రాంగణం భక్తులతో నిండిపోయి ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. సనాతన ధర్మ పరిరక్షణ, ఆధ్యాత్మిక చైతన్య వికాసం, సమాజ సేవ లక్ష్యంగా పీఠం పనిచేస్తోందని శ్యామలరావు తెలిపారు. అనంతరం ఆలయ పూజారి రవికుమార్ ఆధ్వర్యంలో పంచామృత అభిషేకం నిర్వహించి, దాతల సహకారంతో అన్నప్రసాద వితరణ చేపట్టారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు, కమిటీ సభ్యులు, పీఠం సమన్వయకర్తలు, భక్తులు పాల్గొన్నారు.





# అధిపత్యవర్గ పార్టిల్లో కిలుబోమ్మలుగా ఉండకండి!

**బీసీలపై దాడిని తివ్రంగా ఖండిస్తున్నాం సాతురి అనిల్**

**పెద్దపల్లి ఓదెల అక్టోబర్ 04 (అక్షరం న్యూస్)**



పెద్దపల్లి జిల్లాలో శనివారం జరిగిన బీ అర్ ఎస్ బిసి మిటింగ్ లో జరిగిన సంఘటన మన కంటిని మన వెలుతోనే పోడిచెల చెయించిన అధిపత్య వర్గ నాయకులు, బిసి సోదరులారా బానిస భావజాలన్ని వదిలి వాళ్ళు అగ్రకుల అధిపత్య నాయకులు అడించే కిలు బోమ్మల అటలోనుండి మెలుకోని అధిపత్యవర్గ పార్టిలను విడి వాటికి చరమగితం పాడండి అని పిలుపునిచ్చిన బహుజన సమాజ్ పార్టీ నాయకులు సాతూరి అనిల్ ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ ఈ పార్టిలన్ని కుడా నాటి నుండి నేటి వరకు కుడా బిసిలను మోసం చెస్తునే వస్తున్నాయి,బిసి బహుజన వర్గలపై కపట ప్రేమను వలకబోస్తు, ఇలాంటి కుట్రలు పన్నుతునే ఉన్నాయి , పెద్దపల్లి లో బిసి నాయకులకు ఎమ్మెల్యే టికెట్స్ కుడా ఇవ్వడం లేదు ఈ అధిపత్యపార్టిలు, అయిన కుడా మనం ఈ పార్టిలకు ఎందుకు పనిచెయడమో ఒకసారి జ్ఞానంతో సోయితో అలోచన చెయండి, ఆడుక్కోవడం మానండి అత్మగౌరవంతో ఉన్న మన బహుజన పార్టిలో పనిచెయండి, ఓట్లు మావి సిట్లు మీవా ఇకపై చెల్లదు ఇకపై చెల్లదు అని మాన్యశ్రీ కాన్షిరాం గారు అనాడే చెప్పినాడు, ఇకనైనా మెల్కోనండి,ఈ అధిపత్య వర్గ పార్టిలు ఇప్పటివరకి బిసిని ముఖ్యమంత్రి చెయలేదు, బిసిలకు జనాభా ప్రకారంగా అసెంబ్లి పార్లమెంట్ లో టికేట్స్ కుడా ఇవ్వడం లేదు, అయిన మీకు ఏందుకు సోయి వస్తాలేదు, ఈ అధిపత్య వర్గపార్టిల కుట్రలు జ్ఞానంతో సోయితో అలోచన చెసి తక్షణమే అగ్రకుల అధిపత్యవర్గ పార్టిలను విడండి, ఓ బిసి నాయకులారా మనపై మనం దాడి చెసుకోవడం ముర్ఖత్వం అమయకత్వం, తక్షణ మే అగ్రకుల అధిపత్య పార్టి నాయకులు అడించే కిలు బోమ్మలటలో నుండి బయటకు రండి మనం అందరం ఒక్కటే సోదరభావంతో మెలగాలి, ఓ బిసి మెలులో 2028 ఏన్నికల్లో బిసి బిడ్డని ఎమ్మెల్యెగా భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు ఇప్పటికైనా ఆధిపత్య నాయకుల మనస్తత్వాన్ని అర్థం చేసుకోవాలని పార్టీలు వేరైనా అణగారిన వర్గాలంతా ఒకటేనని పేర్కొన్నారు

# రోడ్డు ప్రమాదంలో సాయిబాబు మృతి కాంగ్రెస్ నాయకుల నివాళి

**సాయిబాబు కుటుంబానికి బత్తుల అంజి ప్రగాఢ సానుభూతి**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /ములకలపల్లి/ అక్టోబర్ 4/ అక్షరం న్యూస్:**

రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందిన కాటారపు సాయిబాబు భౌతికకాయానికి భద్రాద్రి జిల్లా కాంగ్రెస్ నాయకులు మరియు మాజీ జెడ్పీటీసీ బత్తుల అంజి, పార్టీ శ్రేణులు ఘనంగా నివాళులర్పించారు. సాయిబాబు అకాల మరణం పట్ల వారు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా బత్తుల అంజి మాట్లాడుతూ.. సాయిబాబు మరణం కుటుంబ సభ్యులకు, బంధుమిత్రులకు తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు. బాధిత కుటుంబానికి మనోధైర్యం కలగాలని, మృతుడి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో ములకలపల్లి కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎండీ జహీరుద్దీన్, అశ్వారావుపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పాలకుర్తి సమిత్, నాయకులు గాదే తిరుపతి రెడ్డి, శనగపాటి రవి, పుల్లూరు వేణు, శనగపాటి అంజి, శ్రీరాముల నాగేశ్వరరావు, పసుపులేటి గణపతి, పువ్వాల నాగు, మేకల నరి, ప్రణయ్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు .



# తొగురుమామిడికుంట బ్రిడ్జికి రూ.80.20 లక్షలు మంజూరు చేయించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**- కృతజ్ఞతలు తెలిపిన మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్**

**చొప్పదండి/ కరీంనగర్, అక్టోబర్ 04 (అక్షరం న్యూస్ )**



మాట ఇవ్వడమే కాదు ఇచ్చినమాటనునిలబెట్టుకోవడమే తన మాటను జవదాటవేసే మనస్తత్వం లేని నిస్వార్థమైన నాయకులు చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అని చొప్పదండి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్ ఒక ప్రకటనలో తెలిపారు. చొప్పదండి నియోజకవర్గం శాసనసభ ఎన్నికలకు ముందు తొగురుమామిడికుంటకు వెళ్లే ప్రధాన రహదారిలో ఎస్సారెస్పీ డి-86 ప్రధాన కాలువపై ఉన్న బ్రిడ్జి శిథిలావస్థకు చేరుకోవడంతో స్థానిక ప్రజలందరూ ఎమ్మెల్యే గా పోటీచేస్తున్న మేడిపల్లి సత్యం దృష్టికి తీసుకువెళ్లారు. ప్రజలతో కలిసి శిథిలావస్థకు చేరిన బ్రిడ్జిని పరిశీలించి తప్పకుండా బ్రిడ్జిని మంజూరి చేయించి, నిధులను కూడా మంజూరి చేయించడమే కాక నిర్మాణం పనులు పూర్తి చేయిస్తానని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆ ఎన్నికల సమయంలో హామీ ఇచ్చారు. ఇచ్చిన మాటకు కట్టుబడి ఉన్న ఎమ్మెల్యే బ్రిడ్జి నిర్మాణానికి ప్రతిపాదనలు పంపించారు. తోగూర్ మామిడికుంట కు వెళ్లే మార్గంలో పెద్ద ఎత్తున రైస్ మిల్లులు ఉండడంతో భారీ లోడుతో కూడిన వాహనాలు ఆ బ్రిడ్జిపై నుండి వెళ్లేందుకు ఏకైక మార్గం కావడంతో ఎప్పుడు కూలుతుందోనన్న భయంతో అటువైపుగా వెళ్లే వాహనదారులు భయాందోళనలకు గురయ్యారు. ప్రతిపాదనలు పంపి ఎమ్మెల్యే డబుల్ రోడ్డు బ్రిడ్జి నిర్మాణానికి రూ. 80.20 లక్షలనిధులను మంజూరు చేయించారు. హామీలు ఇవ్వడమే అంతటితో మరవడమే నేడు చేసే ప్రజా ప్రతినిధుల తీరుకు భిన్నంగా అతి ప్రధాన సమస్యను పల్లె ప్రజల పక్షాన తీర్చిన ఎమ్మెల్యే డా. మేడిపల్లి సత్యం కి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# అయ్యప్ప మహాసంకల్ప కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

## - అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ తెలంగాణ వాలంటీర్ కమాండంట్ జనగామ తిరుపతి

**జ్యోతినగర్ ఎన్టిపిసి, అక్టోబర్ 4 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ :**

అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ ఆధ్వర్యంలో విజయవాడ నగరంలో నవంబర్ మాసం లో జరగనున్న అయ్యప్ప మహా సంకల్ప పూజ సందర్భంగా ఏర్పాటు చేసిన గురుస్వాముల సమ్మేళనానికి పెద్దపల్లి జిల్లా నుండి రాష్ట్ర వాలంటీర్ కమాండంట్ జనగామ తిరుపతి ఆధ్వర్యంలో విజయవాడకు వెళ్లడం జరిగింది. ఆదివారం విజయవాడ నగరంలోని సి వి ఆర్ కాంప్లెక్స్ లో జరిగిన గురుస్వాముల సమ్మేళనం సందర్భంగా మహాసంకల్పం కార్యక్రమం పోస్టర్ ను కార్యక్రమం నిర్వాహక చైర్మన్, సి ఏ అక్కయ్య నాయుడు, ఏ బి ఏ పి జాతీయ అధ్యక్షులు అయ్యప్ప దాస్, కె సీతారం, జి గురునాథ్, బెల్లపు హరి ప్రసాద్, రవిరాజు, రాచర్ల రమేష్, పుల్లం రాజు తో పాటు పలువురు జాతీయ, రాష్ట్ర కమిటీ సభ్యులు పాల్గొని ఆవిష్కరించారు .లిఅఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ పర్యవేక్షణలో...లి అమ్మలగన్నయమ్మ ముగ్గురమ్మల మూలపుటమ్మ కనకదుర్గమ్మతల్లి కొలువైయున్న విజయవాడ మహానగరంలో...అత్యంత వైభవోపేతముగా జరుగనున్న మహా ఆధ్యాత్మిక మహోత్సవం లి"అయ్యప్ప మహా సంకల్పం" మహా పడిపూజ మరియు భజన మహోత్సవం.లి విశ్వశాంతి సిద్ధ్యర్థం, లోక కళ్యాణార్థం, ఈ భువిలోని సమస్త జనులు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని...అఖిలాండకోటి బ్రహ్మాండనాయకుడు హరిహరసుత అయ్యప్పస్వామివారి దివ్యాశీస్సులు అందరికీ కలగాలనే సత్ సంకల్పంతో... "అయ్యప్ప మహా సంకల్పం" మహా పడిపూజ ఘట్టం అత్యంత వైభవంగా నిర్వహించబడుతోంది అని తెలిపారు.పంచాద్రీశ్వరునకు పంచవాయిద్యములతో, శంఖారావములతో, ఘంటానాదములతో, దివ్య జ్యోతులతో... సాక్షాత్తు వైకుంఠాన్ని, కైలాసాన్ని తలపించేలా, శబరిమల దివ్యక్షేత్రం మన కళ్లముందే ప్రత్యక్షము కానుంది... హరిహరసుత అయ్యప్ప స్వామివారికి శబరిమలలో జరుగుతున్న పూజా విధానములో పంచ మహా హోమములు, అష్టాభిషేకములు, త్రికాల అర్చనలు, ఎంతో భక్తిశ్రద్ధలతో నిర్వహించబడనున్నాయి. ఈ మహా పడిపూజ సంబరం సనాతన ఆధ్యాత్మిక అంబరంలో సువర్ణాక్షరాలతో లిఖించదగిన సరికొత్త అధ్యాయానికి శ్రీకారం కానుంది. కోట్లాదిమంది భక్తుల



ఇష్టదైవం... ఇలవేల్పు అయిన శ్రీ అయ్యప్ప స్వామివారికి... శబరిమల మూన్ మేల్శాంతులచే మహా పడిపూజ... అలంగాడ్ యోగం వారిచే విశేష "పానకపూజ"లతో... అనంత భక్తకోటి శరణఘోషలతో.... ప్రతిధ్వనించే శబరిమల దివ్యక్షేత్రం మన కళ్లముందే ప్రత్యక్షం కాబోతున్న దివ్య వైభవోత్సవమే... లి"అయ్యప్ప మహా సంకల్పం"లి అని జనగామ తిరుపతి అన్నారు లి2026 నవంబర్ 21 మరియు 22 తేదీలలో...లి పవిత్ర కార్తీక మాసంలో నిర్ణయించబడిన శుభ ముహూర్తంలో... శబరిమలను తలపిస్తూ జరిగే మహోత్సవమే... "అయ్యప్ప మహా సంకల్పం" మహా పడిపూజ మహోత్సవం మరియు భజన కార్యక్రమం విజయవంతం చేయాలి అని కోరారు. తెలంగాణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన అయ్యప్ప స్వామి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మహా సంకల్పం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జనగామ తిరుపతి కోరారు, ఇక్కడ పల్లెర్ల జగన్ గౌడ్ స్వామి ఉన్నారు

# వృద్ధురాలి అంతిమ సంస్కారాలకి రామ కృష్ణ సేవా సమితి తరపున సహాయం

**చొప్పదండి /కరీంనగర్,అక్టోబర్ 02 (అక్షరం న్యూస్ )**

శుక్రవారం రోజున చొప్పదండి మునిసిపాలిటీ పరిధి లోని 10వ వార్డులో నివాసముంటున్న బోడిగా మల్లమ్మ 80 సంవత్సరాల వయసు వృద్ధురాలు అనారోగ్యంతో మృతి చెందగా వారు పేదవారు అయినందున కుటుంబ సభ్యులు రామకృష్ణ సేవాసమితిని అంతిమ సంస్కారాల ఆర్థిక సహాయం కొరకు సంప్రదించగా దాత కత్తెర్ల రమేష్ సాయినాథ్ సీడ్స్ అండ్ ఫర్టిలైజర్స్ వారు స్పందించి అంతిమ సంస్కారాలకు 5000 రూపాయలు ఆర్థిక సహాయం సేవా సమితి సభ్యులు పడకంటి కృష్ణ గారి చేతులమీదుగా అందించారు .ఈ కార్యక్రమంలో రామకృష్ణ సేవాసమితి అధ్యక్షులు కొక్కుల కనకయ్య, సేవాసమితి ప్రధాన సలహాదారు సత్సంగ్ వ్యవహారాల ఇంచార్జ్ ఉడుత శంకరార్య లు పాల్గొన్నారు. బొడిగె మల్లమ్మ కుటుంబ సభ్యులు దాత కతర్ల రమేష్ గారికి మరియు రామకృష్ణ సేవాసమితి సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు.



# ఘనంగా గుండేటి లక్ష్మి 9వ వర్ధంతి

**పెద్దపల్లి ఓదెల అక్టోబర్ 04 (అక్షర న్యూస్)**

ఓదెల మండలం హరిపురం గ్రామానికి చెందిన పెద్దపల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్ మాతృమూర్తి స్వర్గీయ గుండేటి లక్ష్మి 9వ వర్ధంతి సందర్భంగా పలువురు రాజకీయ నాయకులు, ప్రజా ప్రతినిధులు, పాత్రికేయ మిత్రులు, బంధుమిత్రులు హాజరై ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా స్వర్గీయ గుండేటి లక్ష్మి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి, ఆమె పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని, ఆత్మీయతను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాల్వ శ్రీరాంపూర్ మాజీ ఎంపీపీ నునేటి సంపత్ యాదవ్, బీజేపీ రాష్ట్ర నాయకులు తాత రవి యాదవ్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు కందుల సదాశివ, శ్రీనివాస్, ఐలయ్య గౌడ్, పలువురు పాత్రికేయ మిత్రులు, బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొని స్వర్గీయ గుండేటి లక్ష్మి కి ఘన నివాళులు అర్పించారు.



# బతుకమ్మ కానుకగా మహిళలకు చీరల పంపిణీ

**జ్యోతినగర్, ఎన్టీపీసీ అక్టోబర్ 4 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్ :**

బతుకమ్మ పండుగ సందర్భంగా రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ 1వ డివిజన్ పరిధిలోని ఇందిరమ్మ కాలనీ, పీకే రామయ్య కాలనీల్లో మహిళలకు ఆదివారం చీరలను పంపిణీ చేశారు. ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ఆదేశాల మేరకు 1వ డివిజన్ కార్పొరేటర్ మడిపెల్లి విజయ మల్లేష్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ విజయ మల్లేష్ మాట్లాడుతూ.. తెలంగాణ ఆడపడుచులకు బతుకమ్మ పండుగ ఎంతో విశిష్టమైనదని అన్నారు. మహిళలు ఆనందంగా పండుగను జరుపుకోవాలనే ఉద్దేశంతో ప్రభుత్వం బతుకమ్మ చీరలను పంపిణీ చేస్తోందని తెలిపారు. ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ నాయకత్వంలో ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువ చేస్తున్నామని, డివిజన్‌లోని పేద కుటుంబాలకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని పేర్కొన్నారు. బతుకమ్మ పండుగ సందర్భంగా చీరలను అందజేయడంపై కాలనీల మహిళలు హర్షం వ్యక్తం చేశారు. తమకు పండుగ కానుకగా చీరలు అందించిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్, కార్పొరేటర్ మడిపెల్లి విజయ మల్లేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు.





# నూతన గౌడ సంఘం అధ్యక్షుడిగా శంకర్ గౌడ్ ఏకగ్రీవ ఎన్నిక

**పెద్దపల్లి ఓదెల. అక్టోబర్ 04 (అక్షరం న్యూస్**

ఓదెల మండలం శానగొండ గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో నూతన కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా రంగు శంకర్ గౌడ్, ఉపాధ్యక్షుడిగా జొంగోని వెంకటేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా రంగు రాజు గౌడ్ ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా పెరుమాండ్ల శ్రీనివాస్ గౌడ్, వడ్లకొండ శ్రీనివాస్ గౌడ్, మార్క రాంప్రసాద్ గౌడ్, రంగు ఆనంద్ గౌడ్, రంగు శ్రావణ్ గౌడ్, రంగు రంజిత్ గౌడ్‌లను ఎన్నుకున్నారు. నూతన కమిటీ సభ్యులు గౌడ సంఘ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. సంఘ అభివృద్ధి, సభ్యుల సంక్షేమానికి సమష్టిగా కృషి చేస్తామని పేర్కొన్నారు.



# రోస్టర్ విధానాన్ని సవరించి సామాజిక న్యాయం కల్పించాలి

## కనుమల్ల సంపత్ ఆధ్వర్యంలో

## హైదరాబాద్‌కు తరలివెళ్లిన మాల సోదరులు

**కరీంనగర్/ఇల్లందకుంట/అక్టోబర్ 4/అక్షరం న్యూస్:**

ఎస్సీ గ్రూప్3 రోస్టర్ విధానంలో మాలలకు జరుగుతున్న అన్యాయాన్ని సరిదిద్ది, చట్టబద్ధమైన ప్రాతినిధ్యం, సామాజిక న్యాయం కల్పించాలని డిమాండ్ చేస్తూ కనుమల్ల సంపత్ ఆధ్వర్యంలో ఇల్లందకుంట మండల కేంద్రం నుంచి మాల సోదరులు, మాల కుల బాంధవులు పెద్ద ఎత్తున హైదరాబాద్‌కు తరలివెళ్లారు. హైదరాబాద్‌లోని ఉస్మానియా యూనివర్సిటీ ఠాగూర్ మెడిటోరియంలో నిర్వహించిన కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ గ్రూప్3కు సంబంధించిన రోస్టర్ విధానంలో మొదటి రోస్టర్ పాయింట్‌ను 22వ స్థానంలో కేటాయించడం వల్ల మాలలకు తీవ్ర అన్యాయం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణలోని ఇతర కులాలకు సంబంధించిన రోస్టర్ పాయింట్లు 20లోపే ఉండటంతో పాటు కొన్ని సందర్భాల్లో ఒకటి కంటే ఎక్కువసార్లు రోస్టర్ పాయింట్లు కేటాయించబడుతున్నాయని తెలిపారు. అయితే ఎస్సీ గ్రూప్3కు మాత్రం మొదటి రోస్టర్ పాయింట్ 22వ స్థానంలో కేటాయించడం వల్ల ఉద్యోగ అవకాశాల్లో మాలలకు నష్టం వాటిల్లే పరిస్థితి ఏర్పడుతోందని పేర్కొన్నారు. రోస్టర్ విధానం ఉద్దేశం అన్ని వర్గాలకు సముచితమైన ప్రాతినిధ్యం కల్పించడమేనని, అయితే ప్రస్తుత కేటాయింపుల వల్ల సామాజిక న్యాయం దెబ్బతినే అవకాశం ఉందని వారు అన్నారు. ప్రభుత్వం ఈ అంశాన్ని పునఃపరిశీలించి, రోస్టర్ విధానాన్ని శాస్త్రీయంగా, న్యాయబద్ధంగా సవరించి మాలలకు చట్టబద్ధమైన ప్రాతినిధ్యం కల్పించాలని డిమాండ్ చేశారు. అవకాశాల పంపిణీలో ఎలాంటి అన్యాయం జరగకుండా ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని, రోస్టర్ పాయింట్ల కేటాయింపుపై సమగ్రంగా సమీక్షించి న్యాయం చేయాలని వారు కోరారు. సామాజిక న్యాయం కోసం మాల సోదరులంతా ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు కరీంనగర్ జిల్లా కార్యదర్శి భోగం చిరంజీవి, మాల ఉద్యోగ సంఘాల జిల్లా అధ్యక్షులు మేదరి నరేందర్, భోగం సాయిరాం, తాడెం దిలీప్, దుబాసి శ్రీనివాస్, మేకల సమ్మయ్య, భోగం చరణ్ తదితరులు పాల్గొన్నారు.




# క్రీడల్లో రాణించి ఉన్నత స్థాయికి ఎదగాలి: ఎస్ఐ రాజ్‌కుమార్

**మహబూబాబాద్ జిల్లా/ కొత్తగూడ / అక్టోబర్ 4(అక్షరం న్యూస్ )**

యువతలో దాగి ఉన్న క్రీడా నైపుణ్యాన్ని వెలికితీసేందుకే గ్రామీణ ప్రాంత క్రీడాకారులకు నిరంతరం ప్రోత్సాహం అందిస్తున్నామని స్థానిక ఎస్ఐ రాజ్‌కుమార్ తెలిపారు. కొత్తగూడ మండలం రాంపూర్ గ్రామానికి చెందిన యూత్ సభ్యులకు ఆదివారం ఆయన సొంత ఖర్చులతో వాలీబాల్ కిట్‌ను అందజేశారుఈ సందర్భంగా ఎస్ఐ రాజ్‌కుమార్ మాట్లాడుతూ... యవత చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ క్రీడల్లో చురుగ్గా పాల్గొనాలని సూచించారు. క్రీడలు శారీరక దృఢత్వానికే కాకుండా మానసిక ఉల్లాసానికి ఎంతో తోడ్పడతాయన్నారు. గ్రామీణ ప్రాంత క్రీడాకారులు సమయాన్ని వృథా చేయకుండా క్రమశిక్షణతో సాధన చేసి, మండల, జిల్లా స్థాయిల్లో రాణించి మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆకాంక్షించారు. క్రీడా సామగ్రిని అందజేసిన ఎస్ఐ రాజ్‌కుమార్‌కు రాంపూర్ గ్రామ యువకులు ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.




# పరికిపండ్ల రాజలింగం మృతి పట్ల పద్మశాలి ఉద్యోగ సంఘం సంతాపం

**రామగిరి, (పెద్దపల్లి జిల్లా), అక్టోబర్ 4, అక్షరం న్యూస్:**




తెలంగాణ పద్మశాలి ఉద్యోగ సంఘం పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి పరికిపండ్ల కోటేశం తండ్రి, విశ్రాంత ప్రభుత్వ ఉద్యోగి పరికిపండ్ల రాజలింగం (85) మృతి పట్ల తెలంగాణ పద్మశాలి ఉద్యోగ సంఘం రాష్ట్ర, జిల్లా కమిటీల నాయకులు ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు.గత రెండు నెలలుగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న రాజలింగం వృద్ధాప్య సమస్యల కారణంగా ఆదివారం తెల్లవారుజామున 4 గంటలకు ముత్తారంలోని తన స్వగృహంలో తుదిశ్వాస విడిచారు. ఆయన మృతి వార్త తెలుసుకున్న సంఘం రాష్ట్ర కమిటీ అధ్యక్షుడు ఈగ వెంకటేశ్వర్లు ఫోన్ ద్వారా జిల్లా ప్రధాన కార్యదర్శి పరికిపండ్ల కోటేశంను పరామర్శించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. వాట్సాప్ ద్వారా ప్రత్యేక సంతాప సందేశాన్ని కూడా పంపించారు.అనంతరం జిల్లా కమిటీ నాయకులు ముత్తారంలోని కోటేశం స్వగృహానికి చేరుకుని రాజలింగం పార్థివదేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి తమ సానుభూతిని తెలియజేశారు.నివాళులర్పించిన వారిలో తెలంగాణ పద్మశాలి ఉద్యోగ సంఘం జిల్లా అధ్యక్షుడు కొలిపాక సారయ్య, రాష్ట్ర కమిటీ సహాయ కార్యదర్శి డాక్టర్ దుబాసి విష్ణుమూర్తి, జిల్లా కోశాధికారి కొలిపాక నగేష్, జిల్లా ఉపాధ్యక్షుడు తాటికొండ వెంకటేశ్వర్లు, జిల్లా సహాయ కార్యదర్శి అనుమాండ్ల రాజశేఖర్, ప్రాథమిక సభ్యులు బూర్ల రాజేందర్, ఇప్పనపల్లి మధుకర్, బుజారపు సంపత్, దొంతుల సురేష్, జిల్లా మినిస్టీరియల్ స్టాఫ్ అధ్యక్షుడు రంగు రవి, సూపరింటెండెంట్ సురేష్, మాజీ ఎంపీవో గోవర్ధన్‌తో పాటు పద్మశాలి నాయకులు గూట్ల రమేష్, చిలకాని సారయ్య, చిందం సదానందం, గడ్డం విద్యాసాగర్, నల్లాల శ్రీనివాస్ తదితరులు పాల్గొని రాజలింగం మృతికి సంతాపం తెలిపారు. రాజలింగం ఆత్మకు శాంతి చేకూరాలని, ఈ విషాద సమయంలో ఆయన కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని సంఘం నాయకులు ఆకాంక్షించారు.

# నిద్రపోతున్న నిఘా నేత్రాలు!

### గ్రామాలలో ఆర్థిక నేరాలు అరికట్టేందుకు దోహదపడే సీసీ కెమెరాలకు ఆదరణ కరువు!

### కెమెరాలు ఉన్నా పనిచేయని వైనం.. వరుస చోరీలతో ప్రజల్లో ఆందోళన

**పెద్దపల్లి ఓదెల అక్టోబర్ 04( అక్షరం న్యూస్)**

ఓదెల మండలంలోని గ్రామాల్లో శాంతిభద్రతలను పర్యవేక్షించేందుకు ఏర్పాటు చేసిన నిఘా నేత్రాలు నిద్రపోతున్నాయా? అన్న అనుమానాలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి. నేరాలను అరికట్టేందుకు కీలకంగా ఉపయోగపడాల్సిన సీసీ కెమెరాలు అనేక చోట్ల పనిచేయకపోవడం, మరికొన్ని కెమెరాలు నిర్వహణ లేక మూలకు చేరడం ఆందోళన కలిగిస్తోంది. పెద్ద కొమిర గ్రామంలో వివిధ కూడలిలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు పనిచేయకుండా అలంకారప్రాయంగానే ఉన్నాయని ఆరోపణలు ఉన్నాయి గ్రామాల్లో చోరీలు, అసాంఘిక కార్యకలాపాలు చోటుచేసుకుంటున్నా నిఘా వ్యవస్థను పట్టించుకునే వారు కరువయ్యారనే విమర్శలు వినిపిస్తున్నాయి. కెమెరాలు ఏర్పాటు చేసిన సమయంలో చూపిన శ్రద్ధ వాటి నిర్వహణపై లేకపోవడంతో లక్షల రూపాయల ప్రజాధనం వృథా అవుతోందనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.నేరం జరిగిన తర్వాతే నిఘా కెమెరాల విలువ గుర్తొస్తుందా? అని గ్రామస్థులు ప్రశ్నిస్తున్నారు. కెమెరాలు పనిచేస్తున్నాయా లేదా అన్నది ఎప్పటికప్పుడు పరిశీలించడంతో పాటు, మరమ్మతులకు గురైన వాటిని వెంటనే పునరుద్ధరించాలని ప్రజలు కోరుతున్నారు .గ్రామాల్లో ప్రధాన కూడళ్లు, రహదారులు, మార్కెట్లు, ప్రభుత్వ కార్యాలయాల పరిసర ప్రాంతాల్లో నిఘా వ్యవస్థను పటిష్టం చేసి, కెమెరాల ఫుటేజీని నిరంతరం పర్యవేక్షించేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు. నేరాలను నిరోధించాల్సిన నిఘా నేత్రాలే మూసుకుపోతే.. గ్రామాల భద్రతకు దిక్కెవరు? అని ప్రజలు నిలదీస్తున్నారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి పనిచేయని సీసీ కెమెరాలను గుర్తించి వెంటనే మరమ్మతులు చేపట్టి, నిఘా వ్యవస్థను గాడిలో పెట్టాలని ప్రజలు కోరుతున్నారు కోరుతున్నారు. ఇటీవల పెద్ద కొమిర గ్రామంలో సీసీ కెమెరాకు సమీపంలో ఉన్న మంచినీటి బావి ట్రాన్స్ఫార్మర్ దొంగిలించి పోలీసులకు సవాల్ విసిరారు అదే తరుణంలో భీమవరం పల్లి గ్రామానికి చెందిన భీమరి రాంబాబు అనే రైతు ది పవర్ టిల్లర్ దొంగిలించారు అదే తరుణంలో కెనాల్ వెంట ఉన్న మూడు మోటార్లను దొంగిలించి పోలీసులకే సవాల్ విషయం వైనం తెలిసిందే ఇంత జరుగుతున్న గ్రామాలలో సీసీ కెమెరాలను పనిచేసే విధంగా చర్యలు తీసుకోవడం లేదని ఇప్పటికైనా అధికారులు గ్రామ సర్పంచ్లు దీనిపై చర్యలు తీసుకొని సీసీ కెమెరాలు పనిచేసే విధంగా



ప్రతిష్టంగా ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు

# బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడిగా శ్రీకాంత్

### - ఉపాధ్యక్షుడిగా పుల్ల స్వామి ఏకగ్రీవ ఎన్నిక

**హనుమకొండ జిల్లా/భీమదేవరపల్లి/అక్టోబర్ 4/అక్షరం న్యూస్:-**

భీమదేవరపల్లి మండల కేంద్రంలోని భీమదేవరపల్లి గ్రామ బీఆర్ఎస్ పార్టీ నూతన గ్రామ శాఖ కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల శాఖ నాయకులు, గ్రామ శాఖ నాయకులు, పార్టీ కార్యకర్తల సమక్షంలో నిర్వహించిన సమావేశంలో గ్రామ శాఖ అధ్యక్షుడిగా సాత్రబోని శ్రీకాంత్, ఉపాధ్యక్షుడిగా పుల్ల స్వామిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు శ్రీకాంత్, ఉపాధ్యక్షుడు పుల్ల స్వామి మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తామని తెలిపారు. గ్రామంలోని పార్టీ కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. తమపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన పార్టీ నాయకులు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో బీఆర్ఎస్ మాజీ మండల శాఖ అధ్యక్షుడు మార్పటి మహేందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ షార్పదిన్, గ్రామస్థాయి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





# ముల్కనూర్ సహకార నమూనాపై అధికారుల అధ్యయనం

### - 290 మంది గ్రూప్-1, 2, 3 శిక్షణార్థుల సందర్శన

### - ఆధునిక సేవలు రైతు కేంద్రిత కార్యక్రమాలపై ప్రశంసలు..

**హనుమకొండ జిల్లా/భీమదేవరపల్లి/ అక్టోబరు 04/అక్షరం న్యూస్:-**

డా. మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థలో శిక్షణ పొందుతున్న తెలంగాణ ప్రభుత్వ నూతన గ్రూప్-1, 2, 3 అధికార శిక్షణార్థులు మండలంలోని ఆదివారం ముల్కనూర్ సహకార గ్రామీణ పరపతి, మార్కెటింగ్ సంఘాన్ని రెండు రోజులపాటు సందర్శించారు. మొత్తం 290 మంది శిక్షణార్థులు రెండు విడతలుగా ఈ అధ్యయన పర్యటనలో పాల్గొన్నారు. ఒక్కో విడతలో 145 మంది చొప్పున అధికారులు ఉన్నారు. మొదటి బృందం అక్టోబరు 3న రెండో బృందం అక్టోబరు 4న సంఘాన్ని సందర్శించింది. ఈ సందర్భంగా సంఘం ఆవిర్భావం రైతులకు అందిస్తున్న రుణ పొదుపు వ్యవసాయ ఇన్‌పుట్లు మార్కెటింగ్ ప్రాసెసింగ్ నిల్వ విలువ ఆధారిత సేవలు వివిధ వ్యాపార సంక్షేమ కార్యక్రమాల గురించి సిబ్బంది శిక్షణార్థులకు వివరించారు. అనంతరం సంఘంలోని వివిధ విభాగాలు సదుపాయాలను అధికారులు ప్రత్యక్షంగా పరిశీలించారు.

**ఆధునిక విధానాలపై ఆసక్తి..**

ముల్కనూర్ సహకార సంఘం గ్రామీణ రైతుల అవసరాలను గుర్తించి సహకార వ్యవస్థను ఆధునిక అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి చేస్తూ కొత్త కార్యక్రమాలను అమలు చేయడం తమను ఆకట్టుకుందని శిక్షణార్థులు తెలిపారు. దేశంలోని అత్యుత్తమ ప్రాథమిక సహకార సంఘాల్లో ఒకటైన ముల్కనూర్ నుంచి ప్రత్యక్షంగా నేర్చుకోవడం గొప్ప అధ్యయన అనుభవమని పేర్కొన్నారు.

**అధ్యక్షుడి నాయకత్వంపై ప్రశంసలు..**

సంఘం అధ్యక్షుడు అలిగిరెడ్డి ప్రవీణ్‌రెడ్డి నాయకత్వాన్ని అధికారులు ప్రత్యేకంగా ప్రశంసించారు. సంప్రదాయ సహకార కార్యకలాపాలకు పరిమితం కాకుండా ఆధునిక సాంకేతికత విలువ ఆధారిత



సేవలు కొత్త వ్యాపార కార్యక్రమాలు రైతు కేంద్రిత వినూత్న పథకాలను ప్రవేశపెట్టి సంఘాన్ని బహుముఖ సహకార సంస్థగా తీర్చిదిద్దడం స్ఫూర్తిదాయకమని అన్నారు.సమర్థవంతమైన నాయకత్వం సభ్యుల విశ్వాసం వృత్తిపరమైన నిర్వహణతో గ్రామీణ సహకార వ్యవస్థ ఆర్థిక సామాజిక మార్పుకు దోహదపడగలదని ముల్కనూర్ సంఘం నిరూపిస్తోందని శిక్షణార్థులు పేర్కొన్నారు. భవిష్యత్తులో ప్రభుత్వ అధికారులుగా విధులు నిర్వర్తించే సమయంలో గ్రామీణాభివృద్ధి, రైతు సంక్షేమం, సహకార సంస్థల నిర్వహణకు ముల్కనూర్ అనుభవాలు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. కార్యక్రమంలో సంఘం జనరల్ మేనేజర్ ఎం. రామ్‌రెడ్డితో పాటు వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొని శిక్షణార్థులకు వివరాలు అందించారు.

# ఎలక్ట్రికల్ షాప్స్ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు గా పొనగంటి అంజయ్య

**కరీంనగర్/జమ్మికుంట/అక్టోబర్ 04/అక్షరం న్యూస్:**

జమ్మికుంట పట్టణ ఎలక్ట్రికల్ షాప్స్ ఓనర్స్ అసోసియేషన్ నూతన అధ్యక్షులు గా పొనగంటి అంజయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అసోసియేషన్ సభ్యుల సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా సభ్యులు మాట్లాడుతూ ఎలక్ట్రికల్ వ్యాపారులు ఎదుర్కొంటున్న సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో పాటు, వ్యాపారుల హక్కులు, సంక్షేమం కోసం అసోసియేషన్ తరఫున కృషి చేయాలని ఆకాంక్షించారు. పట్టణంలో ఎలక్ట్రికల్ వ్యాపారుల మధ్య ఐక్యతను మరింత బలోపేతం చేసి, అందరి సహకారంతో అసోసియేషన్‌ను ముందుకు తీసుకెళ్లాలని సూచించారు.అధ్యక్షులు గా ఎన్నికైన పొనగంటి అంజయ్య మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి అధ్యక్ష బాధ్యతలు అప్పగించిన అసోసియేషన్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. వ్యాపారుల సమస్యల పరిష్కారం కోసం అందరినీ కలుపుకొని పనిచేస్తానని, అసోసియేషన్ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. అనంతరం నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన పొనగంటి అంజయ్యను అసోసియేషన్ సభ్యులు, పలువురు వ్యాపారులు అభినందించారు.



# జమ్మికుంట లెదర్ పార్క్ పునరుద్ధరణకు పోరాటం

### 500 కుటుంబాలకు ఉపాధి కల్పించేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలి.

### చర్మకారుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మోతె స్వామి

**కరీంనగర్/జమ్మికుంట/అక్టోబర్ 04/అక్షరం న్యూస్:**

జమ్మికుంటలో సుమారు 24 ఏళ్లుగా మూతపడిన లెదర్ పార్క్‌ను వెంటనే పునఃప్రారంభించి చర్మకార కుటుంబాలకు ఉపాధి, జీవనోపాధి కల్పించాలని తెలంగాణ లెదర్ పార్క్ చర్మకారుల సంక్షేమ సంఘం డిమాండ్ చేసింది. ఈ మేరకు బీసీ, ఎస్సీ, ఎస్టీజేఏసీ రాష్ట్ర కార్యదర్శి చిలువేరు శ్రీకాంత్ మహారాజ్‌కు సంఘం నాయకులు వినతిపత్రం అందజేశారు. బీసీ, ఎస్సీ, ఎస్టీజేఏసీ చైర్మన్ విశారదన్ మహారాజ్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ప్రజా సమస్యల పరిష్కారం, సామాజిక న్యాయం, రాజ్యాధికార సాధన కోసం చేపడుతున్న లక్ష కిలోమీటర్ల 'మా భూమి' రథయాత్ర కరీంనగర్ జిల్లా జమ్మికుంట నుంచి పునఃప్రారంభం కానున్న నేపథ్యంలో లెదర్ పార్క్ సమస్యను సంఘం నాయకులు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా చర్మకారుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మోతె స్వామి మాట్లాడుతూ జమ్మికుంటలో దాదాపు 24 ఏళ్ల క్రితం మూతపడిన లెదర్ పార్క్‌ను ఇప్పటివరకు పాలించిన ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. లెదర్ పార్క్‌ను పునఃప్రారంభిస్తే ప్రత్యక్షంగా, పరోక్షంగా సుమారు 500 కుటుంబాలకు ఉపాధి అవకాశాలు లభించే అవకాశం ఉందని తెలిపారు.చర్మకార వృత్తిపై ఆధారపడి జీవిస్తున్న మాదిగ, మాల, ఇతర ఉపకులాల కుటుంబాలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు లెదర్ పార్క్ పునరుద్ధరణ ఎంతో అవసరమని ఆయన అన్నారు. పార్క్‌ను ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో అభివృద్ధి చేసి, స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరారు.లెదర్ పార్క్ పునఃప్రారంభం కోసం ప్రభుత్వంపై ప్రజాస్వామ్య పద్ధతిలో పోరాటం చేసేందుకు విశారదన్ మహారాజ్ నాయకత్వంలో ముందుకు సాగుతామని మోతె స్వామి స్పష్టం



చేశారు. ఈ సమస్యను రాష్ట్రస్థాయిలో ప్రధాన అంశంగా తీసుకెళ్లి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. ఈ సందర్భంగా బీసీ, ఎస్సీ, ఎస్టీజేఏసీ రాష్ట్ర కార్యదర్శి చిలువేరు శ్రీకాంత్ మహారాజ్ మాట్లాడుతూ జమ్మికుంట లెదర్ పార్క్ సమస్యను తమ దృష్టికి తీసుకువచ్చినందుకు సంఘం నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. చర్మకారుల ఉపాధి, ఆర్థికాభివృద్ధికి సంబంధించిన సమస్యల పరిష్కారానికి ప్రజా ఉద్యమాల ద్వారా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తామని పేర్కొన్నారు. అలాగే అక్టోబర్ 9న జమ్మికుంటలోని స్వాతి గార్డెన్‌లో నిర్వహించనున్న 'ఎవరి కులం వారికి అంత వాటా' సభకు బీసీ, ఎస్సీ, ఎస్టీ కుల సంఘాల నాయకులు, అంబేద్కర్‌వాదులు, ప్రజా సంఘాల ప్రతినిధులు, మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై సభను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. సామాజిక న్యాయం, సమాన అవకాశాలు, ప్రజల హక్కుల సాధన కోసం ఐక్యంగా ఉద్యమించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో లెదర్ పార్క్ చర్మకారుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మోతె స్వామితో పాటు జిల్లా నాయకులు సందీప్, తిరుపతి, సాగర్, కొమురయ్య, సారయ్య, రవి, నర్సయ్య, లింగయ్య, సురేష్, రామస్వామి, శివాజీ, లక్ష్మణ్, హరిష్, దీపక్, గోపి, చక్రపాణి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాల పోస్టర్ ను ఆవిష్కరించిన ఆలయ కమిటీ

**ఖమ్మం/ వైరా టౌన్ అక్టోబర్ 4 (అక్షరం న్యూస్)**



ఖమ్మం జిల్లా వైరా మున్సిపాలిటీ రెండో వార్డు హనుమాన్ బజార్ లో శ్రీ మహాలక్ష్మిఅమ్మవారి దేవాలయం నందు శ్రీదేవి శరన్న నవరాత్రి మహోత్సవ పోస్టర్ ను జై విలాసిని ఫౌండేషన్ అధినేత కుంచపు రాంబాబు, ఆలయ కమిటీ చైర్మన్ వేముల నాగరాజు, కమిటీ సభ్యులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. దసరా పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీ మహాలక్ష్మి అమ్మవారి దేవాలయంలో శ్రీదేవి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు ఈనెల 11వ తేదీ నుండి 21వ తేదీ వరకు దేవీ నవరాత్రి ఉత్సవాలు నిర్వహించటం జరుగుతుందని ఉత్సవాలతోపాటు బతుకమ్మ వేడుకలు నిర్వహిస్తామని తెలిపారు ఉత్సవాలకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు పల్లపు కొండలరావు, ఓర్సు శ్రీను, వేముల కుమార్, బండారు నాగరాజు, ఉప్పు మల్లయ్య , దేవల,శ్రీరామ్ ఓర్సు రామకృష్ణ, తురక చిన్న రాములు, వేముల బాలయ్య, వల్లెపు ఏడుకొండలు , వల్లెపు రాము, పల్లపు సతీష్, ఓర్సు గోపి స్థానికులు పాల్గొన్నారు.

# పాడి ఉదయ్ నందన్ రెడ్డికి 'ఫెలో ఆఫ్ ఎమినెన్స్' గౌరవం

## - ప్రపంచ ఉన్నత విద్యా అభివృద్ధి అకాడమీ ఆధ్వర్యంలో ప్రతిష్ఠాత్మక సత్కారం

**కరీంనగర్/వీణవంక/అక్టోబర్ 04/అక్షరం న్యూస్:**

ప్రపంచ ఉన్నత విద్యా అభివృద్ధి అకాడమీ ఆధ్వర్యంలో అంతర్జాతీయ అహింసా దినోత్సవం2026 సందర్భంగా ప్రముఖ పారిశ్రామికవేత్త, సాంకేతిక రంగ నిపుణులు, యాప్ టీవీ మరియు ట్యుటోరిటో వ్యవస్థాపకులు, ముఖ్య కార్యనిర్వహణ అధికారి పాడి ఉదయ్ నందన్ రెడ్డికి ప్రతిష్ఠాత్మక 'ఫెలో ఆఫ్ ఎమినెన్స్ ఆఫ్ డబ్ల్యూఎహెడ్' బిరుదుతో ఘనంగా సత్కరించారు. సాంకేతికత, విద్య, డిజిటల్ ఆవిష్కరణల రంగాల్లో ఆయన అందిస్తున్న విశిష్ట సేవలను గుర్తిస్తూ ఈ గౌరవాన్ని ప్రదానం చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. నిజాయితీ, అంకితభావం, సృజనాత్మక ఆలోచన, వ్యవస్థాపక నైపుణ్యాలతో సమాజానికి ఉపయోగపడే అనేక వినూత్న కార్యక్రమాలకు ఆయన దిశానిర్దేశం చేస్తున్నారని పేర్కొన్నారు.విద్యా రంగంలో సాంకేతిక పరిజ్ఞానాన్ని విస్తృతంగా వినియోగించడంతో పాటు, డిజిటల్ వేదికల ద్వారా ప్రపంచవ్యాప్తంగా ప్రజలకు సేవలు అందించేందుకు పాడి ఉదయ్ నందన్ రెడ్డి చేస్తున్న కృషి ప్రశంసనీయమని నిర్వాహకులు కొనియాడారు. సాంకేతికత, విద్య ద్వారా సమాజాలను మరింత శక్తివంతం చేయాలనే ఆయన నిబద్ధత యువతకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తోందన్నారు. ప్రపంచ సమాజం గర్వపడేలా విశిష్ట సేవలు అందిస్తున్న వ్యక్తులను గుర్తించి గౌరవించాలనే ఉద్దేశంతో ప్రపంచ ఉన్నత విద్యా అభివృద్ధి అకాడమీ ఈ ప్రతిష్ఠాత్మక బిరుదును అందిస్తున్నట్లు తెలిపారు. పాడి ఉదయ్ నందన్ రెడ్డికి లభించిన ఈ గౌరవం ఆయన ప్రతిభ, కృషి, సేవలకు దక్కిన ఘనమైన గుర్తింపుగా పలువురు అభినందించారు. భవిష్యత్తులోనూ ఆయన మరిన్ని విజయాలు సాధించి, విద్యా మరియు సాంకేతిక రంగాల అభివృద్ధికి మరింతగా సేవలందించాలని ఆకాంక్షించారు.



# నేటి యువతకు పాపన్న వారసత్వాన్ని అందించారు

## - తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రమణ





**జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్)అక్టోబరు 04:**

ప్రపంచ దేశాలకు సర్వాయి పాపన్న పోరాట పటిమను తెలియజేయడంతో పాటు నేటి యువతకు ఆయన వారసత్వాన్ని అందించాలనే లక్ష్యంతోనే 'పాపన్న యాదిలో సాగుతున్న పోరు యాత్ర ' పాట రూపంలో చిత్రీకరిస్తున్నామని తెలంంగాణ కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎం.వి.రమణ అన్నారు. మూడున్నర శతాబ్దాల క్రితమే బహుజనుల రాజ్యాధికారం కోసం మొగలాయి సామ్రాజ్యవాదులను ఎదుర్కోవడానికి జనగామ జిల్లా రఘు నాథపల్లి మండలం ఖిలాషాపూర్ లో శత్రుదుర్భేద్యమైన కోటను పోరాట యోధుడు, గెరిల్లా వీరుడు సర్వాయి పాపన్న నిర్మించాడు. పాపన్న పోరాట పటిమను ప్రపంచ దేశాలకు తెలియజేయాలనే లక్ష్యంతో తెలంగాణ కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో పాపన్న ఏలిన ఖిలాషాపూర్ కోటలోనే ఆయన పోరాట పటిమ ప్రతిబింబించే విధంగా ఆదివారం పాట చిత్రీకరణను ప్రారంభించారు.పాట చిత్రీకరణలో ఖిలాషాపూర్కు చెందిన గౌడ వృత్తి వేషదారణలో కల్లు గీత కార్మిక లు, మహిళలు, గొల్ల కరుమలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎం.వి.రమణతో పాటు కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సర్వాయి పాపన్న జీవిత చరిత్ర, పోరాట పటిమ, అమరత్వాన్ని, త్యాగాన్ని పాట రూపంలో ప్రజలకు తెలియజేయడానికి కృషి చేస్తున్నామని. పాపన్న నిర్మించిన సర్వాయి కోట, తాటికొండ కోట, ఖిలాషాపూర్ కోటలను ప్రభుత్వం పర్యాటక కేంద్రాలుగా గుర్తించి అభివృద్ధి పర్చాలని అన్నారు. పాపన్న పాపన్నచరిత్రను ప్రజలకు అర్థమయ్యే రీతిలో చిత్రీకరిస్తున్న విడియోను ప్రతి ఒక్కరు విక్షించి పాపన్న చరిత్రను తెలుసుకొని ఆయన పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో చింతల మల్లేషం, సుప్రజ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ విజయ్ కుమార్, బూడిద గోపి. గైని శ్రీనివాస్, కుర్ర రాజు, పగిడిపల్లి కృష్ణ, బీమగోని చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ వెడ్డింగ్ ఫోటోగ్రఫీ అవార్డు, భారత్ కళా పురస్కారం-2026 అందుకున్న ముత్యాల నాగేశ్వరరావు

**ఖమ్మం/ వైరా టౌన్ అక్టోబర్ 4 (అక్షరం న్యూస్)**

హైదరాబాద్ నగరం శంషాబాద్,లో 2.3.4. తేదీలలో ఎస్.ఎస్. కన్వెన్షన్ హల్ లో జరుగుతున్న ఫోటో ట్రేడ్ షో సందర్భంగా సిగ్మా ఫోటోగ్రఫీ అకాడమీ ఆఫ్ ఇండియా మరియు ట్రేడ్ షో నిర్వాహకులు సంయుక్తంగా జాతీయ స్థాయిలో వెడ్డింగ్ ఫోటోగ్రఫీ పోటీలు నిర్వహించగా ముత్యాల నాగేశ్వరరావు ఉత్తమ వెడ్డింగ్ ఫోటోగ్రఫీ అవార్డు మరియు భారత్ కళా పురస్కార్-2026 కి ఎంపిక అయ్యాడు. ఈ అవార్డు ను నిర్వాహకులు మరియు ఇండస్ట్రీ పెద్దల చేతులమీదిగా అందుకున్నాడు. నాగేశ్వరరావు మాట్లాడుతూ ఈ అవార్డు మరియు పురస్కారం అందుకోవడం ప్రత్యేకమని, తన ప్రతిభను గుర్తించి ఈ అవార్డులు అందించిన ఆర్గనైజేర్లు కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు అలాగే తన ఈ ఫోటోగ్రఫీ ప్రయాణం లో సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో సిగ్మా ఫోటోగ్రఫీ అకాడమీ ఆఫ్ ఇండియా చైర్మన్ ఎం. సి శేఖర్, ట్రేడ్ షో నిర్వాహకులు ఎడిట్ పాయింట్ రమేష్, ఫోటోటెక్ అధినేత అభిమన్యురెడ్డి మరియు వేల సంఖ్యలో ఫోటోగ్రాఫర్స్ పాల్గొన్నారు.




# అక్టోబర్ 9న పంచాయతీ కార్మికుల రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలి

## గ్రామపంచాయతీ కార్మికుల జీతాలు పెంచాలి: సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి కొప్పుల శంకర్

**కరీంనగర్/హుజురాబాద్/అక్టోబర్ 04/అక్షరం న్యూస్:**

గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని, వారి వేతనాలను పెంచాలని డిమాండ్ చేస్తూ అక్టోబర్ 9న హైదరాబాద్‌లోని ఎస్వీకేలో నిర్వహించనున్న పంచాయతీ కార్మికుల రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి కొప్పుల శంకర్ పిలుపునిచ్చారు.ఆదివారం హుజురాబాద్ మండల సీఐటీయూ కార్యాలయంలో రాచర్ల మల్లేశం అధ్యక్షతన కరీంనగర్ జిల్లా గ్రామపంచాయతీ యూనియన్ జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన కొప్పుల శంకర్ మాట్లాడుతూ.. గ్రామపంచాయతీ కార్మికులకు 2019 నుంచి ఇప్పటివరకు వేతనాలు పెంచకపోవడం బాధాకరమన్నారు. ప్రస్తుతం నెలకు రూ.9,500 వేతనంతో కుటుంబాలను పోషించుకోవడం కార్మికులకు తీవ్ర ఇబ్బందిగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల మేరకు గ్రామపంచాయతీ కార్మికులకు కనీస వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, బహుళ ప్రయోజన విధానాన్ని రద్దు చేసి కేటగిరీల వారీగా పనులు కేటాయించాలని కోరారు. అదేవిధంగా అధికారులు, సర్పంచ్‌ల నుంచి కార్మికులు ఎదుర్కొంటున్న వేధింపులను అరికట్టేందుకు ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని అన్నారు. గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలపై ప్రభుత్వం వెంటనే స్పందించి వేతనాలను పెంచాలని, లేకపోతే దశలవారీగా ఆందోళన కార్యక్రమాలను చేపట్టాల్సి వస్తుందని హెచ్చరించారు. రాష్ట్ర యూనియన్ కార్యాచరణలో భాగంగా అక్టోబర్ 9న హైదరాబాద్‌లో రాష్ట్ర సదస్సు నిర్వహించనున్నట్లు తెలిపారు. అనంతరం అక్టోబర్ 26న వేలాది మంది పంచాయతీ కార్మికులతో హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద ధర్నా కార్యక్రమం



నిర్వహించనున్నట్లు వెల్లడించారు. జిల్లాలోని అన్ని మండలాలు, గ్రామపంచాయతీలకు చెందిన కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని రాష్ట్ర సదస్సును, తదుపరి పోరాట కార్యక్రమాలను విజయవంతం చేయాలని కొప్పుల శంకర్ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో యూనియన్ జిల్లా కోశాధికారి ఎండిగా రవీందర్‌రావు, కమిటీ సభ్యులు ఎలుకపల్లి సారయ్య, రామానుజన్, కాడే శేఖర్, వడ్లూరి లక్ష్మీనారాయణ, ఆకునూరి సుధాకర్, సమ్మయ్య, మొలుగూరి ప్రేమ్‌కుమార్, రుద్రారపు నాంపల్లి, రామగిరి మల్లయ్య, కొండనపల్లి హరీష్, సారయ్య తదితరులు పాల్గొన్నారు.

# వాలీబాల్ క్రీడాకారులకు న్యాయం చేయాలి

## క్రీడా ప్రాంగణాన్ని కాపాడాలి, యువతను ప్రోత్సహించాలి..

## రేపటి పౌరుల భవిష్యత్తుకే మా ఆరాటం.. తల్లాడ వాలీబాల్ క్లబ్.

**ఖమ్మం/తల్లాడ టౌన్ అక్టోబర్ 4( అక్షరం న్యూస్)**

తల్లాడ మండల కేంద్రంలో రెవెన్యూ ఆఫీస్ ప్రక్కనగల వాలిబాల్ క్రీడా ప్రాంగణాన్ని కాపాడాలని తల్లాడ వాలీబాల్ క్లబ్ నేతృత్వంలో నిరసనలు జరిగాయి. ఈ వాలీబాల్ క్రీడా ప్రాంగణం చరిత్ర ఇప్పటిది కాదని గత 40 సంవత్సరాల క్రితమే ఆ స్థలాన్ని వాలీబాల్ క్రీడా ప్రాంగణానికి కేటాయించారని ఆనాటి ఎస్పీ క్రాంతి రానా టాటా ప్రారంభించి ఫౌండేషన్ స్టోన్ వేశారని.దాని ప్రక్కన ఉన్న స్థలాన్ని కూడా క్రీడ ప్రాంగణాలకి కేటాయించారని కానీ ఇప్పుడు ఆ ప్రదేశాన్ని ఐకెపి బిల్డింగు కు కేటాయించి అక్కడ పనులు చేపట్టారని తక్షణమే వాటిని నిలిపివేసి క్రీడా ప్రాంగణాన్ని కాపాడాలని తద్వారా యువ క్రీడల్లో నైపుణ్యత పెరిగి అనేక ప్రభుత్వ ఉద్యోగాలలో ప్రజలకు సేవ చేయిస్తారని,ఈ ప్రాంతంలో గతంలో రెండు మూడు సార్లు కూడా నేషనల్ లెవెల్ వాలీబాల్ టోర్నమెంట్స్ జరిగాయని ఆ టోర్నమెంట్స్ కు నేషనల్ ఇండియన్ కెప్టెన్ వెంకటనారాయణ కూడా హాజరయ్యారు. అలా ఎందరో మహానుభావులు ఆటలు ఆడి ప్రయోజకులైన చరిత్ర ఆ స్థలానికుందని అట్టి స్థలాన్ని ఎట్టి పరిస్థితుల్లో వదులుకోవమని.ఇది మా స్వార్థం కోసం కాదని రేపటి పౌరుల భవిష్యత్తు కోసమేనని ఈ సందర్భంగా వారు తెలియజేశారు.



# ఐకెపి బిల్డింగ్ నిర్మాణ పనులను తక్షణమే నిలిపివేయాలి..

## నారపోగు ప్రసాద్, షేక్ మహారాజ్ డిమాండ్..

**ఖమ్మం/తల్లాడ టౌన్ అక్టోబర్ 4( అక్షరం న్యూస్)**

తల్లాడ మండల కేంద్రంలో అంబేద్కర్ భవన్ పక్కన నిర్మించడానికి సిద్ధంగా ఉన్న ఐకెపి బిల్డింగు నిర్మాణ పనులను తక్షణమే నిలిపివేయాలని ప్రజలు కోరుతున్నారు. ఆ ప్రాంతంలో అంబేద్కర్ భవన్ మరియు వాలీబాల్ క్రీడా ప్రాంగణం ఉండడం చేత నిత్యం మండలంలో ఉన్న యువకులు వాలీబాల్ ఆడుతూ ఉంటారు, ఆ వాలీబాల్ ఏడ ప్రాంగణం పక్కనే గతంలో లాంగ్ జంప్ ఐజంపు తదితర ఆటలు కూడా ఆడేవారు జిమ్ము కోసం ఏర్పాటు చేసిన స్థలం అది ఆ స్థలంలో ఐకెపి సిబ్బంది బిల్డింగ్ భవనాన్ని ప్రారంభించడానికి ఇప్పుడు సిద్ధ పడ్డారు. కానీ అది గతంలోనే క్రీడా ప్రాంగణాలకు ఏర్పాటు చేసిన స్థలం అట్టి స్థలంలోకి మరి ఎటువంటి కార్యక్రమాలు చేపట్టకుండా ఉండాలని సూచిస్తున్నాం. ఐకెపి సిబ్బందికి నిత్యం ఏవో ఒక మీటింగులు ఉంటాయి.ఈ క్రమంలో వారికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ముందుగా గుర్తించి ఆ పనులను అక్కడ నిలిపివేసి,గతంలో ఐకెపి బిల్డింగుల నిమిత్త ం శంకుస్థాపనలు కూడా జరిగాయి.ఆ ప్రాంతంలో కానీ, ఎన్ఎస్పి స్థలాల సమీపంలో కూడా ఖాళీ స్థలాలు ఉన్నాయి.ఆ ప్రాంతాలలో ఆ పనులను ప్రారంభించడం చేత అటు ఐకెపి సిబ్బందికి,ఇటూ యువ క్రీడాకారులకు ఎటువంటి ఇబ్బందులు కలగవని,తద్వారా యువ క్రీడాకారులకు ప్రోత్సాహం ఇచ్చినట్లు కూడా ఉంటుందని వివిధ ప్రభుత్వ సర్వీసుల్లో వారు పాల్గొని భవిష్యత్తులో రాణించేందుకు అవకాశం ఈ వాలీబాల్ క్రీడలు ఉపయోగపడతాయని గుర్తు చేస్తున్నాము, కావున మనసులో పెట్టుకొని వాటిపై విచారణ జరిపి ప్రస్తుతం జరుగుతున్న ఐకెపి పనులను నిలుపుదల చేసి ప్రజలు సూచించిన ఆయా ప్రాంతాలలో బిల్డింగ్ నిర్మాణ పనులు చేపట్టితే ఐకెపి సిబ్బందికి కూడా శ్రేయస్కరంగా ఉంటుందని తెలియజేస్తున్నాము. ఈ కార్యక్రమంలో వాలీబాల్ క్లబ్ అధ్యక్షులు ధరావత్ కృష్ణ,ఉపేందర్, మొక్క సైదులు,పెరిక శ్రీను, రవి,యాసిన్,మోషే,నాగ, సత్యనారాయణ, రామారావు మహారాజ్, సంపత్,విజయ్,అజయ్, హుస్సేన్,మధరా, పుల్లారావు,ముస్తఫా,నవీన్, తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే రాందాస్ నాయక్ చే వైరా మార్కెట్‌లో పెసల, వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం..

## మార్కెట్ కమిటీ చైర్మన్ బొళ్ళ గంగా రావు

**ఖమ్మం/ వైరా టౌన్ అక్టోబర్ 4 (అక్షరం న్యూస్)**

వైరా వ్యవసాయ మార్కెట్‌లో ఈనెల సోమవారం మార్క్ ఫైడ్ ద్వారా పెసల కొనుగోలు కేంద్రాన్ని శాసనసభ్యులు శ్రీ మాలోత్ రాందాస్ నాయక్ చేతుల మీదుగా ప్రారంభించనున్నట్లు మార్కెట్ కమిటీ చైర్మన్ బోళ్ళ గంగారావు తెలిపారు.ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ బోళ్ళ గంగారావు మాట్లాడుతూవైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ కృషి, చొరవతో వైరా వ్యవసాయ మార్కెట్‌లో పెసల కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ఈ కొనుగోలు కేంద్రాన్నిఈరోజు ఎమ్మెల్యే శ్రీ మాలోత్ రాందాస్ నాయక్అధికారికంగాప్రారంభించనున్నారని తెలిపారు.వైరా నియోజకవర్గ పరిధిలోని పెసల సాగు చేస్తున్న రైతులకు తమ పంటను మార్కెట్‌లో విక్రయించుకునే అవకాశం కల్పించడంలో భాగంగా ఈ కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.రైతులు తమ పెసల పంటను కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చి, ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరకు విక్రయించుకోవాలని బోళ్ళ గంగారావు సూచించారు.రైతులు దళారులను ఆశ్రయించకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా పంటను విక్రయించుకోవాలని ఆయన కోరారు.పెసల కొనుగోలు కేంద్రం ఏర్పాటుకు కృషి చేసిన ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ రైతాంగం తరపున, మార్కెట్ కమిటీ తరపున ప్రత్యేక కృతజ్ఞతలు,ధన్యవాదాలుతెలియజేస్తున్నట్లు మార్కెట్ కమిటీ చైర్మన్ బోళ్ళ గంగారావు పేర్కొన్నారు.రైతులకు మద్దతు ధరతో పంట విక్రయానికి అవకాశం కల్పించడం ద్వారా ఈ కొనుగోలు కేంద్రం ఉపయోగకరంగా ఉంటుందని ఆయన తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైరా వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కాపా సుధాకర్, డైరెక్టర్స్ జాలాది తిరుపతిరావు, మోత్కూరి వెంకటేశ్వరరావు, రేచర్ల సత్యం, ఐవి నాగేశ్వరరావు, రేచర్ల మల్లీశ్వరి తదితరులు పాల్గొన్నారు..



# బెల్టు షాపులో మద్యం మత్తులో వ్యక్తిపై బీరు సీసాతో దాడి

**●గ్రామాలలో బెల్ట్ షాపుల జోరు**

**●బెల్ట్ షాప్ ల వైపు కన్నెత్తి చూడని ఎక్సైజ్ , పోలీస్ శాఖ అధికారులు**



చిగురుమామిడి/అక్టోబర్ 04, అక్షరం న్యూస్,

బెల్ట్ షాప్ లో మద్యం మత్తులో వ్యక్తిపై బీరు సీసాతో దాడికి పాల్పడిన ఘటన చిగురుమామిడి మండలం రేకొండ గ్రామంలో జరిగింది. ఎస్సై జగదీశ్వర్ తెలిపిన వివరాల ప్రకారం..రేకొండ గ్రామంలోని ఒక బెల్ట్ షాప్ వద్ద శనివారం రాత్రి మద్యం మత్తులో వ్యక్తిగత కక్షల నేపథ్యంలో ఇదే గ్రామానికి చెందిన పంకేర్ల రాజు అనే వ్యక్తి బీరు సీసాతో దాడి చేయడంతో దాసరి సాగర్ రెడ్డి అనే యువకుడి తలకు తీవ్ర గాయాలయ్యాయి. తల పగిలి తీవ్ర రక్తస్రావం కావడంతో బాధితుడిని కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.రాజు పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

**గ్రామాల్లో బెల్ట్ షాపుల జోరు**

అక్టోబర్ 2 గాంధీ జయంతి రోజు కూడా గ్రామాలలో మద్యం షాపులలో మద్యం జోరుగా విక్రయాలు జరిగినాయనే ఆరోపణ కూడా లేకపోలేదు.గాంధీ జయంతి రోజు నిగా పెట్టాల్సిన పోలీస్, ఎక్సైజ్ శాఖ అధికారులు కూడా అటువైపు కనీసం కన్నెత్తి చూడలేదనేటువంటి ఆరోపణలు కూడా లేకపోలేదు. గుడి, బడి అనే తేడా లేకుండా గ్రామాల్లో విచ్చలవిడిగా, వాటికి దగ్గరలో మద్యం విక్రయాలు జరుగుతున్నాయని ఆరోపణలు కూడా లేకపోలేదు. బెల్ట్ షాప్ ల నిర్మూలనపై ఎక్సైజ్ శాఖ అధికారులకు పలువురు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన, కనీసం అటువైపు కన్నెత్తి చూడడం లేదని ఆరోపణ కూడా వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు మొద్దు నిద్ర విడి మండలంలోని గ్రామాలలోని బెల్ట్ షాపులపై ప్రత్యేక దృష్టి సారించలని, మండల ప్రజలు కోరుతున్నారు.

# ప్రజా సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి

**● ఆల్ ఇండియా ఫార్వర్డ్ జిల్లా కన్వీనర్: చిరంజీవి.**



సంగారెడ్డి జిల్లా, / నారాయణఖేడ్/అక్టోబర్ 4, అక్షరం న్యూస్: సంగారెడ్డి జిల్లా పరిధిలో రైతులు, కార్మికులు, ఉద్యోగులు, నిరుద్యోగులు, విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ సంగారెడ్డి జిల్లా కన్వీనర్ చిరం జీవి డిమాండ్ చేశారు.వ్యవసాయ పనులకు ఇబ్బంది లు లేకుండా రైతులకు రోజుకు కనీసం 9 గంటల నాణ్య మైన విద్యుత్‌ను నిరంతరాయంగా సరఫరా చేయాలని డిమాండ్ చేశారు.కార్మికుల సమస్యలను పరిష్కరించి వారి హక్కులను కాపాడేందుకు ప్రభుత్వం చర్యలు తీ సుకోవాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల పీఆర్సీతో పాటు పెండింగ్‌లో ఉన్నసమస్యలనుపరిష్కరించాలని డిమాం డ్ చేశారు.నిరుద్యోగ యువతకు తగిన ఉద్యోగ అవకా శాలు కల్పించడంతో పాటు ఖాళీగా ఉన్న పోస్టులను భ ర్తీ చేయాలని కోరారు. విద్యార్థులు, విద్యార్థినులు ఎదు ర్కొంటున్న విద్యా సంబంధితసమస్యలను పరిష్కరించి మెరుగైన విద్యా వసతులు కల్పించాలన్నారు.ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసి సంక్షేమ, అభివృద్ధి కా ర్యక్రమాలను వేగవంతం చేయాలని ఆయన ప్రభుత్వా న్ని కోరారు. అన్ని వర్గాల ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ ప్రజల పక్షాన నిరం తరం పోరాటం చేస్తుందనితెలిపారు.ఈకార్యక్రమంలో జిల్లా నాయకులు లక్ష్మణ్ కోయల్ తదితరులు పాల్గొ న్నారు.

# నారాయణఖేడ్‌ను కరువు ప్రాంతంగా ప్రకటించాలి

**●- రైతులను ఆదుకునేందుకు తక్షణమే కరువు సహాయక చర్యలు చేపట్టాలి.**

**●మాజీ ఎమ్మెల్యే: భూపాల్ రెడ్డి.**



సంగారెడ్డి జిల్లా/ నారాయణఖేడ్ / అక్టోబర్ 4/ అక్షరం న్యూస్:నారాయణఖేడ్ నియోజకవర్గంలో వర్షాభావ ప రిస్థితులతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి తెలిపారు. నియోజక వర్గాన్ని కరువు ప్రాంతంగా ప్రకటించి, నష్టపోయిన రైతు లను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.ఈ మేరకు ఖేడ్ సబ్‌కలెక్టర్ ఉమా హారతిని శనివారం కలిసి వినతిపత్రం అందజేశారు. సకాలంలో తగినంత వర్షాలు లేకపోవడం తో పంటలకు నీరందక ఇబ్బందులు ఎదురవుతున్నాయని, విద్యుత్ సరఫరాలో అంతరాయాల కారణంగా వ్యవసాయ బోర్లు, మోటార్లు సక్రమంగా పనిచేయక పం టలు ఎండిపోతున్నాయని ఆయన వివరించారు.రైతు లు పెట్టుబడులు పెట్టి సాగు చేసిన పంటలు వర్షాభావ పరిస్థితుల కారణంగా దెబ్బతింటే తీవ్ర ఆర్థిక నష్టాన్ని ఎ దుర్కొనే పరిస్థితి ఉందన్నారు. అధికారులు క్షేత్రస్థాయి లో పంట నష్టాన్ని పరిశీలించి అంచనా వేయాలని ప్రభు త్వం నుంచి తగిన ఆర్థిక సహాయం, కరువు ఉపశమన చర్యలు అందించాలని సబ్‌కలెక్టర్‌ను కోరారు.

# విద్యుత్ సబ్‌స్టేషన్ ముట్టడి

**● నాణ్యమైన 24 గంటల విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్.**



సంగారెడ్డి జిల్లా/కల్హేర్/అక్టోబర్ 4/అక్షరం న్యూస్:

రైతులకు నాణ్యమైన 24 గంటల విద్యుత్ సరఫరా చే యాలని డిమాండ్ చేస్తూ, శనివారం కల్హేర్ విద్యుత్ సబ్ స్టేషన్‌ను రైతులతో కలిసి బీఆర్ఎస్ నాయకులు ఆది వారం ముట్టడించి నిరసన వ్యక్తం చేశారు. విద్యుత్ స రఫరాలో అంతరాయాల కారణంగా ట్రాన్స్‌ఫార్మర్లు కాలి పోవడంతో పాటు బోరు మోటార్లు దెబ్బతింటున్నాయని దీంతో పంటలను కాపాడుకోవడంలో రైతులు తీవ్ర ఇ బ్బందులు ఎదుర్కొంటున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా రైతులు ప్రభుత్వం, స్థానిక ఎ మ్మెల్యేకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ వెంటనే సమ స్యను పరిష్కరించి, నిరంతర విద్యుత్ సరఫరా అందిం చాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే పంటల సాగుకు భా రీగా పెట్టుబడులు పెట్టామని, విద్యుత్ సమస్యలతో పం టలు దెబ్బతినే పరిస్థితి ఏర్పడుతోందని పేర్కొన్నారు. రై తుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించి ఆ దుకోవాలని కోరారు. కార్యక్రమంలో రైతులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# స్వరూపకు రూ.2 లక్షల సీఎం సహాయ నిధి చెక్కు



హనుమకొండ జిల్లా/ భీమదేవరపల్లి/ అక్టోబరు 04/ అక్షరం న్యూస్:-

మండలంలోని మల్లారం గ్రామానికి చెందిన గాలిబు స్వరూపకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా మంజూరైన రూ.2 లక్షల ఆర్థిక సాయం చెక్కును ఆదివారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పోచంపల్లి రాజిరెడ్డి అందజేశారు.ఈ సందర్భంగా రాజిరెడ్డి మాట్లాడుతూ.. ఆపదలో ఉన్న పేద కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు. వైద్య ఖర్చుల భారాన్ని తగ్గించేందుకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతగానో దోహదపడుతుందని తెలిపారు. ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వం పలు కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు.కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ ఉపాధ్యక్షుడు నారగొని నరేందర్, కిసాన్ సెల్ కార్యదర్శి గుడెల్లి ధర్మేందర్‌రెడ్డి, మల్లారం గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు రంగు రాజు తదితరులు పాల్గొన్నారు. ఆర్థిక సాయం మంజూరుకు సహకరించిన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్‌కు స్వరూప కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# కసరవేన ఓదెలు కుటుంబానికి మండల శాఖ అధ్యక్షుడు కాంగ్రెస్ నేతల పరామర్శ



హనుమకొండ జిల్లా/భీమదేవరపల్లి/ అక్టోబర్ 04/అక్షరం న్యూస్:-

మండలంలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన ఇటీవల మృతి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు కసరవేన ఓదెలు కుటుంబ సభ్యులను కాంగ్రెస్ పార్టీ భీమదేవరపల్లి మండల శాఖ అధ్యక్షుడు పోచంపల్లి రాజిరెడ్డి, ఆదివారం పరామర్శించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఓదెలు పార్టీకి అందించిన సేవలను ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు.ఈ సందర్భంగా పోచంపల్లి రాజిరెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీకి ఓదెలు చేసిన సేవలు మరువలేనివని అన్నారు. ఆయన మృతి పార్టీకి, గ్రామానికి తీరని లోటని పేర్కొన్నారు. కష్టకాలంలో పార్టీకి అండగా నిలిచిన నాయకుడిని కోల్పోవడం బాధాకరమన్నారు. ఓదెలు కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల యూత్ అధ్యక్షుడు జక్కుల అనిల్, మండల సీనియర్ నాయకులు కొమరవెల్లి చంద్రశేఖర్ గుప్తా, ఆదరి రవీందర్, కొత్తపల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పొన్నాల మధుసూదన్ రెడ్డి, సీనియర్ నాయకులు సికబాబు, మ్యాకల ఐలయ్య, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ ఉపసర్పంచ్ బోడ రవీందర్, వార్డు సభ్యులు, మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు

# బలగాని మియాకు నివాళులర్పించిన అన్నారుగూడెం కాంగ్రెస్ పార్టీ నాయకులు

ఖమ్మం/తల్లాడ అక్టోబర్ 4 (అక్షరం న్యూస్)

తల్లాడ మండలం అన్నారుగూడెం గ్రామానికి చెందిన బలగాని మియా(55) గుండెపోటుతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న అన్నారుగూడెం కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారుగూడెం గ్రామ శాఖ అధ్యక్షులు తుమ్మలపల్లి రమేష్ జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి గోవిందు శ్రీనివాసరావు, అన్నారుగూడెం మాజీ విడీసీ చైర్మన్ మారెళ్ళ మల్లికార్జునరావు తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు తాళ్ల జోసెఫ్ హాజరై మృతదేహానికి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు ఈ కార్యక్రమంలో వారి వెంట, రామారావు,కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు.



# ప్రజావాణికి అధికారులు సకాలంలో హాజరు కావాలి : జిల్లా కలెక్టర్ అంకిత్



భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / అక్టోబర్ 4 / అక్షరం న్యూస్ -:

అక్టోబర్ 05 వ తేదీ సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు ఉదయం 10 గంటలకు హాజరుకావాలని జిల్లా కలెక్టర్ అంకిత్ తెలిపారు. ప్రజలు తమ తమ సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వక ఫిర్యాదులను సమర్పించాలని సూచించారు.ఉదయం 10.30 గంటలకు ప్రజావాణి కార్యక్రమం ప్రారంభమవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. సంబంధిత శాఖాధికారులు ప్రజల నుండి అందిన ఫిర్యాదులను వెంటనే స్వీకరించి, తగిన చర్యలు తీసుకునేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. జిల్లా ప్రజల సౌకర్యార్థం సబ్ కలెక్టర్ భద్రాచలం కార్యాలయంలో, మరియు ఆర్డీవో కార్యాలయం కొత్తగూడెంలో ప్రజావాణి నిర్వహించబడుతుందని, అదేవిధంగా జిల్లాలోని అన్ని మండల ప్రజా పరిషత్ కార్యాలయాల్లో ప్రజావాణి నిర్వహించబడుతుందని, ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు.

# పూర్వ విద్యార్థుల సమ్మేళనం



ఖమ్మం/ తల్లాడ టౌన్ అక్టోబర్ 4 (అక్షరం న్యూస్)

తల్లాడ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2002 -2003 విద్యాసంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసిన విద్యార్థులు ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనమును ఘనంగా నిర్వహించుకున్నారు. ఆనాటి గురువులు పూర్వ విద్యార్థుల కలిసి రోజంతా ఉత్సాహంగా గడిపారు. తమ పాత జ్ఞాపకాలను ప్రస్తుత పరిస్థితులను ఒకరికొకరు వేసుకున్నారు. ఆనాటి గురువులను సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. కార్యక్రమంలో ఆనాటి గురువులు కిషోర్ బాబు, వెంకటరమణ, నిర్మల జ్యోతి, కరుణాకర్ రెడ్డి, శ్రీనివాసరావు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# తల్లాడలో అయ్యప్ప స్వామి దేవాలయ నిర్మాణానికి సన్నాహక సమావేశం

**●స్థల ఎంపికపై గ్రామస్తుల అభిప్రాయ సేకరణ**



ఖమ్మం/తల్లాడ టౌన్ అక్టోబర్ 4( అక్షరం న్యూస్)

తల్లాడలో అయ్యప్ప స్వామి దేవాలయ నిర్మాణానికి సన్నాహక చర్యల్లో భాగంగా ఆదివారం గ్రామస్తులతో సమావేశం నిర్వహించారు. దేవాలయ నిర్మాణానికి అనువైన స్థలాన్ని ఎంపిక చేయడంతో పాటు ఆలయ నిర్మాణానికి సంబంధించిన పలు అంశాలపై సమావేశంలో చర్చించారు.అయ్యప్ప స్వామి ఆలయ నిర్మాణం గ్రామస్తులందరి సహకారంతో చేపట్టాలని, భక్తుల సౌకర్యాలను దృష్టిలో ఉంచుకుని అనువైన స్థలాన్ని ఎంపిక చేయాలని సమావేశంలో అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. స్థల ఎంపిక విషయంలో గ్రామస్తుల సూచనలు, అభిప్రాయాలను సేకరించారు.ఆలయ నిర్మాణం కోసం అవసరమైన స్థలం, భక్తులకు రాకపోకల సౌకర్యం, భవిష్యత్ అవసరాలు తదితర అంశాలను పరిగణనలోకి తీసుకుని అందరి అభిప్రాయాలతో తుది నిర్ణయం తీసుకోవాలని నిర్ణయించారు. అయ్యప్ప స్వామి ఆలయ నిర్మాణం త్వరితగతిన ప్రారంభించేందుకు అవసరమైన సన్నాహక చర్యలను ముందుకు తీసుకెళ్లాలని సమావేశంలో నిర్ణయించారు.ఈ కార్యక్రమం లో గ్రామ పెద్దలు సర్పంచ్ పెరిక నాగేశ్వరావు, వేమిరెడ్డి క్రిష్ణ రెడ్డి, ఈలప్రోలు లాలయ్య, కొమ్మినేని రామయ్య,పసుమర్తి కాశి, చాల్లా ఆంజనేయులు, గుంటుపల్లి వెంకటయ్య,శ్రీకాంత్,అర్చకులు మణికంఠ శర్మ, అయ్యప్ప భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# టియుడబ్ల్యూజె (ఐజెయు) రాష్ట్ర అధ్యక్షుడు విరహత్ అలీ బాదేపహాడ్ పుణ్యక్షేత్ర సందర్శన





?మద్నూర్ / అక్టోబర్ 04( అక్షరం న్యూస్ - కామారెడ్డి ) తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ( టియుడబ్ల్యూజె ) రాష్ట్ర అధ్యక్షుడు జనాబ్ విరహత్ అలీ ఆదివారం ప్రముఖ పుణ్యక్షేత్రమైన బాడపహాడ్‌ను సందర్శించారు. జిల్లా అధ్యక్షుడు రాజినీకాంత్ తో కలిసి ఆయన ఈ క్షేత్రానికి విచ్చేయగా, యూనియన్ నాయకులు, స్థానిక జర్నలిస్టులు ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు.?ఈ పర్యటన సందర్భంగా విరహత్ అలీ పుణ్యక్షేత్ర దర్గా విశిష్టత, నలు మూలల నుండి భక్త జనులు సందర్శన పరిసరాలను పరిశీలించి, అక్కడ కొంత సమయం గడిపారు. ఈ పర్యటనకు సంబంధించిన పలు విశేషాలను, మధుర జ్ఞాపకాలను చిత్రాల రూపంలో భద్రపరిచారు.?ఈ సందర్భంగా విరహత్ అలీ మాట్లాడుతూ.. జర్నలిస్టుల సంక్షేమం, హక్కుల పరిరక్షణ మరియు యూనియన్ ఐక్యత కోసం టియుడబ్ల్యూజె( ఐజెయు) నిరంతరం కృషి చేస్తుందని స్పష్టం చేశారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి, వారి శ్రేయస్సుకు తమ యూనియన్ ఎల్లప్పుడూ ముందుంటుందని పేర్కొన్నారు. రాష్ట్ర అధ్యక్షుడి సమర్థవంతమైన నాయకత్వాన్ని, జర్నలిస్టుల సంక్షేమానికి టియుడబ్ల్యూజె అందిస్తున్న సేవలను ఈ సందర్భంగా పలువురు సభ్యులు మరియు స్థానికులు అభినందించారు.?ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రాజినీకాంత్ తో పాటు మాజీ జిల్లా అధ్యక్షుడు లతిఫ్, మొయిన్, పలువురు జర్నలిస్టు యూనియన్ నాయకులు, ప్రతినిధులు పాల్గొన్నారు.



## ముల్కనూర్ మొబైల్ షాప్ యూనియన్ నూతన కమిటీ ఎన్నిక

- అధ్యక్షులు లహరి సెల్ పాయింట్ గౌడ చంద్రబాబు..
- కోశాధికారిగా శ్రీసాయి సెల్ పాయింట్ సతీష్ కుమార్..



హనుమకొండ జిల్లా/ భీమదేవరపల్లి/అక్టోబరు 04/ అక్షరం న్యూస్:- మండలంలోని ముల్కనూర్ గ్రామ మొబైల్ షాప్ యజమానుల యూనియన్ నూతన కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. యూనియన్ అధ్యక్షుడిగా లహరి సెల్ పాయింట్ నిర్వాహకుడు గౌడ చంద్రబాబు, కోశాధికారిగా శ్రీ సాయి సెల్ వరల్డ్ నిర్వాహకుడు సతీష్‌కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు గౌడ చంద్రబాబు మాట్లాడుతూ మొబైల్ షాప్ యజమానులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానన్నారు. వ్యాపారుల సంక్షేమం, షాపుల అభివృద్ధికి అవసరమైన సహకారం అందిస్తూ యూనియన్‌ను ఐక్యంగా ముందుకు తీసుకెళ్తానని తెలిపారు. సభ్యులందరి సహకారంతో యూనియన్‌ను మరింత బలోపేతం చేస్తామని పేర్కొన్నారు.కార్యక్రమంలో కమిటీ సభ్యులు పోతుగంటి రవీందర్, రాజు, నాగా సెల్ పాయింట్ దేవి మొబైల్స్ ప్రవీణ్, మిల్కూరి రాజకుమార్, మంచికట్ల రాజేష్, నవాజ్ పాయింట్ వినోద్, చేలిపూరి రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీపీసీ--ఎఫ్‌సీఐ క్రాస్‌రోడ్‌లో పోలీసుల ఆకస్మిక తనిఖీలు

**మద్యం సేవించి వాహనాలు నడపొద్దని సీఐ కృష్ణకుమార్ సూచన**




జ్యోతినగర్, ఎన్టీపీసీ అక్టోబర్ 4 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ : ఎన్టీపీసీ--ఎఫ్‌సీఐ క్రాస్‌రోడ్‌లో రామగుండం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కృష్ణకుమార్ ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి పోలీసులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా కార్లు, ద్విచక్ర వాహనాలను తనిఖీ చేయడంతో పాటు మద్యం సేవించి వాహనాలు నడుపుతున్నారా అనే విషయమై తనిఖీలు చేపట్టారు.వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సీఐ కృష్ణకుమార్ సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున డ్రంక్ అండ్ డ్రైవ్‌కు దూరంగా ఉండాలని కోరారు. వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, అన్ని భద్రతా జాగ్రత్తలు పాటించాలని సూచించారు.ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని ప్రధాన కూడళ్లలో తరచూ ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తామని సీఐ తెలిపారు. తనిఖీల్లో ఎన్టీపీసీ ఏఎస్సై బుచ్చినాయుడు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# క్రీడల్లో రాణించి రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పతకాలు సాధించాలి...






- ఉల్లాసంగా జిల్లా సబ్‌జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ పోటీలు ప్రారంభించిన నాగా సీతారాములు.

భద్రాద్రి కొత్తగూడెం /కొత్తగూడెం / అక్టోబర్ 4 / అక్షరం న్యూస్ -: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా సబ్‌జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ పోటీలు ఆదివారం కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో ఉత్సాహభరిత వాతావరణంలో ప్రారంభమయ్యాయి. ఈ పోటీలకు టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై ఒలింపిక్ జెండాను ఊపి పరుగు పందెం పోటీలను ప్రారంభించారు.

ఈ సందర్భంగా నాగా సీతారాములు యాదవ్ మాట్లాడుతూ విద్యతో పాటు క్రీడలకు సమాన ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. చిన్న వయసు నుంచే క్రీడలపై ఆసక్తి పెంపొందించుకోవాలని, బాలురతో పాటు బాలికలు కూడా అధిక సంఖ్యలో అథ్లెటిక్స్‌లో పాల్గొని రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పతకాలు సాధించాలని ఆకాంక్షించారు. జిల్లా నలుమూలల నుంచి సుమారు 300 మంది క్రీడాకారులు పాల్గొనడం ఆనందదాయకమన్నారు. ఎండను సైతం లెక్కచేయకుండా క్రీడాకారులు ఉత్సాహంగా పోటీల్లో పాల్గొనడం అభినందనీయమన్నారు.

అథ్లెటిక్స్ ద్వారా ప్రతిభావంతులైన క్రీడాకారులకు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. క్రీడాకారులకు అవసరమైన ప్రోత్సాహం, మెరుగైన వసతులు కల్పించేందుకు కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో మహీధర్ రెడ్డి, అథ్లెటిక్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా అబ్జర్వర్ మందుల వెంకటేశ్వర్లు, అథ్లెటిక్స్ కోచ్ డి. మల్లికార్జునరావు, కోచ్‌లు ఎం. నాగరాజు, పి. నాగేందర్, జె. గిరిప్రసాద్, షేక్ రియాజ్ పాషా, కిన్నెరసాని ప్రసాద్, ఐటీడీఏ అసిస్టెంట్ స్పోర్ట్స్ ఆఫీసర్ వెంకట్ నారాయణ, ఈశ్వర్, జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ట్రెజరర్ బి. హనుమంతరావు, మాస్టర్ అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్షులు మంజులాల్ తదితరులు పాల్గొన్నారు.




## ఎన్టీఆర్ విగ్రహానికి లక్ష రూపాయలు విరాళం ఇచ్చిన తెలుగుదేశం పార్టీ జిల్లా నాయకులు వనమ వాసు




ఖమ్మం/ తల్లాడ టౌన్ అక్టోబర్ 4( అక్షరం న్యూస్)

తల్లాడ రింగ్ రోడ్ సెంటర్లో ఏర్పాటు చేస్తున్న నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్) భారీ విగ్రహం ఒక ఎత్తైన వేదికపై ఉంది. విగ్రహం పసుపు గుడ్డలతో/వస్త్రంతో కప్పబడి ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉంది.

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు: తెలుగుదేశం పార్టీ జిల్లా నాయకుడు వనమ వాసుతో పాటు ఇతర స్థానిక నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో విగ్రహం వద్దకు చేరుకున్నారు. ఆవిష్కరణ/ఏర్పాట్ల పురోగతిని పరిశీలించిన అనంతరం, ఎన్టీఆర్ విగ్రహ ఏర్పాటు కార్యక్రమానికి, అభివృద్ధికి సహకారంగా వనమ వాసు ?1,00,000 (లక్ష రూపాయలు) విరాళాన్ని ,, వనమా వాసు ఈ కార్యక్రమంలో తాళ్లూరు అప్పారావు నున్న నవీన్ కొండపల్లి కరుణాకర్ నాగార్జున శ్రీను, కూచిపూడి వెంకటేశ్వరావు, టౌన్ అధ్యక్షులు మొక్క కృష్ణార్జున,కొమ్మినేని రామయ్య,నరసరావు , చల్ల నాగయ్య, గరిక వెంకటేశ్వర్లు, నారు పోగు రమేష్, తేలపుట్ల వెంకటేశ్వర్లు, విసనపల్లి శ్రీను, టైగర్ నున్న రామారావు, శ్రీనివాస్ రెడ్డి, నార పోగు ప్రసాదు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అభిమానులు అజయ్ సంఖ్యలో పాల్గొని విగ్రహాన్ని పరిశీలించారు.

# వెన్నవల్లి గుట్ట అక్రమ తవ్వకాల్లో విషాదం

# సొరంగం కూలి జేసీబీ డ్రైవర్ దుర్మరణం

- ప్రమాదమని తెలిసినా ఆగని తవ్వకాలు..
- మైనింగ్ అధికారుల నిర్లక్ష్యంపై స్థానికుల ఆగ్రహం.

ఖమ్మం/ కల్లూరు అక్టోబర్ 4 (అక్షరం న్యూస్)

కల్లూరు : కల్లూరు మండల పరిధిలోని పెద్ద కోరుకొండి - వెన్నవల్లి గ్రామాల మధ్య ఉన్న అత్యంత ఖరీదైన వెన్నవల్లి గుట్ట వద్ద ఘోర ప్రమాదం జరిగింది.వెన్నవల్లి కొండ చుట్టూ సొరంగం లాగా తవ్వడంతో ఒక్కసారిగా కొండ కుప్పకూలింది.ఈ ప్రమాదంలో మట్టి కింద చిక్కుకుని జేసీబీ డ్రైవర్ దుర్మరణం చెందాడు.ఇది ముందే ఊహించిన ప్రమాదమే అయినప్పటికీ,అక్రమ తవ్వకాలు జరుగుతూనే ఉన్నాయి.

### ముడుపుల మాయనా? అధికారుల నిర్లక్ష్యమా?

అక్రమ తవ్వకాల వెనుక ముడుపుల మాయ ఏమైనా



ఉందా? లేక ఎవరి ప్రోద్బలంతోనైనా అధికారులు కళ్లు మూసుకున్నారా? అసలు ఎందుకింత నిర్లక్ష్యం? ఎందుకింత సాహసం? అంటూ పెద్ద కోరుకొండి, వెన్నవల్లి గ్రామస్తులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారుల అలసత్వమే ఒక నిండు ప్రాణాన్ని బలిగొందని మండిపడుతున్నారు.

### అత్యంత రహస్యంగా ఉంచేందుకు యత్నాలు..

ఈ దారుణ ఘటన బయటకు పొక్కకుండా,రహస్యంగా ఉంచేందుకు వెన్నవల్లి కొండ యజమానులు నానా ప్రయత్నాలు చేసినట్లు సమాచారం.అయితే స్థానికుల ద్వారా ఈ విషయం వెలుగులోకి వచ్చింది.ఇప్పటికైనా అధికారులు స్పందించి,అక్రమ తవ్వకాలకు పాల్పడుతున్న యజమానులపై,నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

## ఎస్కేపు ను పునరుద్ధరించినందుకు మంత్రులకి, ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలిపిన

- అన్నారుగూడెం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతులు
- మూడు నాలుగు రోజుల్లో సిరిపురం మేజర్ ద్వారా నీటిని విడుదల చేయనున్న.. సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా డాక్టర్ రాగమయి దయానంద్



తల్లాడ. అక్టోబర్. 4 సిరిపురం మేజర్ కాలువ నిర్మాణ పనుల్లో భాగంగా అన్నారుగూడెం గోపాల్పేట నరసరావుపేట రామచంద్రపురం, బిల్లుపాడు, గొల్లగూడెం రైతులకు ఉపయోగపడే ఎస్కేప్ ను సిరిపురం మేజర్ కాలవ మరమ్మత్తులలో భాగంగా తొలగించారు. దీని మూలంగా చుట్టుపక్కల ఉన్న గ్రామాల రైతులకు నష్టం జరుగుతున్నందున మంత్రులు ఉత్తమ కుమార్ రెడ్డికి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకి సత్తుపల్లి శాసన సభ్యురాలు మట్టా డాక్టర్ రాగమయి దయానంద్ కి పునరుద్ధరించాలని అన్నారుగూడెం కాంగ్రెస్ పార్టీ నాయకులు జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గోవిందు శ్రీనివాసరావు, అన్నారుగూడెం మాజీ విడిసి చైర్మన్ మారెళ్ళ మల్లికార్జునరావు, అన్నారుగూడెం గ్రామ శాఖ అధ్యక్షులు తుమ్మలపల్లి రమేష్, తల్లాడ మండలం కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు తాళ్ల జోసెఫ్ , రైతులు ఎల్లంకి వెంకటయ్య,వినతిపత్రం అందజేశారు.

ఈ సందర్భంగా స్పందించిన మంత్రులు ఎమ్మెల్యే నీటిపారుదల శాఖ అధికారులతో మాట్లాడి రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉన్న ఎస్కేప్ ను పునరుద్ధరించారు. ఈ సందర్భంగ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆదివారం సందర్శించి, పునరుద్ధరించిన ఎస్కేప్ ను, మేజర్ కల్వ పనులను పరిశీలించారు. మేజర్ కాలవ మరమ్మత్తులు జరుగుతున్నప్పటికీ ప్రతిపక్షాలు రాజకీయ లబ్ధి కోసం రైతులను రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు సిరిపురం మేజర్ కాలువ పనులు పూర్తి కావొచ్చినందున మూడు నాలుగు రోజుల్లో ఎమ్మెల్యే రాగమయి దయానంద్ తో సిరిపురం మేజర్ కాలువ ద్వారా నీటిని విడుదల చేస్తామన్నారు. రైతులెవరు ప్రతిపక్షాలు మాయ మాటలు నమ్మొద్దని ఈ సందర్భంగా వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వారు వెంట గోపాల్పేట నాయకులు పెద్ద తిరుమలయ్య, ఇండ్ల రంగ,వలరాజు,రాఘవ, రామారావు, మోహనరావు అన్నారుగూడెం గ్రామ రైతులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## కంటిని కాపాడుకోండి

మధుమేహం అనగానే చాలామందికి రక్తంలో చకెర స్థాయులు, ఆహార నియమాలు, గుండె లేదా కిడ్నీ సమస్యలే గుర్తొస్తాయి. కానీ, ఈ మహమ్మారి కంటి చూపును కూడా గుల్ల చేస్తుందనే విషయాన్ని చాలామంది గుర్తించరు. డయాబెటిస్ వల్ల కంటి లోపల తీవ్రమైన నష్టం జరుగుతుంది. ఇండియన్ జర్నల్ ఆఫ్ క్లినికల్ అండ్ ఎక్స్పెరిమెంటల్ ఆప్తమాలజీ నిర్వహించిన ఒక అధ్యయనంలో ఈ దిగ్భ్రాంతికర నిజాలు వెల్లడయ్యాయి. కంటి చూపు బాగుంది కదా అని భావిస్తూ, దాదాపు 60 శాతానికి పైగా బాధితులు కంటి పరీక్షలను పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నారని ఈ పరిశోధన పేరొంది. డయాబెటిస్ వల్ల వచ్చే కంటి సమస్యలు ఎలాంటి నొప్పి లేదా చూపులో మార్పులు లేకుండానే ఏళ్ల తరబడి లోపల పెరిగిపోతుంటాయి. నగరాల్లోని ఐటీ ప్రొఫెషనల్స్, మధ్య వయసులు, యువతలో షుగర్ వ్యాధి వేగంగా విస్తరిస్తున్నది. సాధారణంగా మధుమేహ బాధితులు బ్లడ్, షుగర్ లెవెల్స్ తరచూ చెక్ చేయించుకుంటారు కానీ, కంటి పరీక్షల జోలికి వెళ్లరు. చూపు మసకబారడం, కళ్ల ముందు నల్లటి చుకలు రావడం లేదా చదవడంలో ఇబ్బంది తలెత్తే వరకు కంటి వైద్యుడిని సంప్రదించరు. ఇలాంటి లక్షణాలు బయటపడే సమయానికే జరగాల్సిన నష్టం జరిగిపోతుందని వైద్యులు హెచ్చరిస్తున్నారు.

రక్తంలో చకెర స్థాయులు దీర్ఘకాలంపాటు నియంత్రణలో లేనప్పుడు, అవి కంటి లోపల ఉండే సూక్ష్మ రక్తనాళాలను దెబ్బతీస్తాయి. మనం స్పష్టంగా చూడటానికి కారణమైన రెటీనా సక్రమంగా పనిచేయాలంటే ఈ రక్తనాళాలే ఆధారం. షుగర్ తీవ్రత వల్ల ఈ నాళాలు బలహీనపడటం, వాపు రావడం లేదా రక్తం కారడం జరుగుతుంది. ప్రారంభ దశలో దీనివల్ల ఎలాంటి స్పష్టమైన హెచ్చరికలు ఉండవు. లోపల నష్టం జరుగుతున్నా సరే, బాధితుడు ఎప్పటిలాగే చదవడం, డ్రైవింగ్ చేయడం వంటి పనులు చేసుకోగలడు. మధుమేహం వల్ల కంటి శుక్లాలు, గ్లకోమాతో పాటు రెటీనా మధ్య భాగంలో వాపు వచ్చే ప్రమాదం ఉంది. దీనిని డయాబెటిక్ మాక్యులర్ ఎడెమా అని పిలుస్తారు. ఈ సమస్యలు ముదిరితే చిన్న అక్షరాలు చదవడం, ఫోన్ వాడటం, మనుషుల ముఖాలను గుర్తుపట్టడం, రాత్రి పూట డ్రైవింగ్ చేయడం కష్టంగా మారుతుంది. అందుకే చూపు మసకబారే వరకు వేచి చూడకుండా ముందే జాగ్రత్త పడాలి. కంటి చూపు బాగున్నంత మాత్రాన కళ్లు ఆరోగ్యంగా ఉన్నాయని అనుకోవడం పెద్ద పొరపాటు. చూపు స్పష్టంగా ఉన్నవారిలో కూడా డయాబెటిక్ రెటినోపతి అంతర్గతంగా ఉండే అవకాశం ఉంది. క్రమం తప్పకుండా రెటీనా పరీక్షలు చేయించుకోవడం ద్వారా కంటి లోపలి మార్పులను ముందే పసిగట్టవచ్చు.

# ఎర్రుపాలెం మండలంలో రూ.12.89 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన భట్టి విక్రమార్క





- గ్రామీణ రహదారులు, ఎస్సీ కాలనీల్లో సీసీ రోడ్ల నిర్మాణానికి శ్రీకారం..

ఖమ్మం /మధిర అక్టోబర్ 4 (అక్షరం న్యూస్) ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గంలోని ఎర్రుపాలెం మండలంలో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క శంకుస్థాపన చేశారు. మొత్తం రూ.12.89 కోట్ల అంచనా వ్యయంతో ఈ పనులను చేపట్టనున్నారు.ఎర్రుపాలెం: ఎర్రుపాలెం నుంచి జమలాపురం వరకు బీటీ రహదారి నిర్మాణం .. రూ.5.35 కోట్లు.ఎర్రుపాలెం: ఎస్సీ కాలనీలో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణం... రూ.55 లక్షలు.- రామాపురం: రామాపురం నుంచి కొత్తపాలెం వరకు బీటీ రహదారి నిర్మాణం.. రూ.6.15 కోట్లు.- రామాపురం: ఎస్సీ కాలనీలో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణం ..రూ.13 లక్షలు.- రెమిడిచర్ల: ఎస్సీ కాలనీలో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణం ..రూ.71 లక్షలు.ఈ అభివృద్ధి పనులతో గ్రామీణ ప్రాంతాల్లో రహదారి సౌకర్యాలు మెరుగుపడటంతో పాటు, ఎస్సీ కాలనీల్లో అంతర్గత రహదారుల నిర్మాణానికి ఊతం లభించనుంది. ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించే లక్ష్యంతో ఈ పనులను చేపడుతున్నారు.





# తాగునీటి సరఫరాలో నిర్లక్ష్యాన్ని సహించేది లేదు: డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

- స్కూళ్ల ఆధునికీకరణ, బ్రిడ్జిల నిర్మాణ పనులు వేగవంతం చేయాలి..
- మెప్మా ద్వారా మధిర పట్టణంలో 10 వేల మంది మహిళలకు నైపుణ్య శిక్షణ..
- జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ తో కలిసి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించిన డిప్యూటీ సీఎం..



ఖమ్మం/ఎర్రుపాలెం, అక్టోబర్ 4( అక్షరం న్యూస్) ప్రజా సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తోందని, ప్రజలకు ప్రాథమిక సౌకర్యాలు అందించడంలో ఎలాంటి నిర్లక్ష్యాన్ని సహించేది లేదని రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అధికారులను హెచ్చరించారు. ఆదివారం ఎర్రుపాలెం మండలం జమలాపురంలోని వాసిరెడ్డి ఫంక్షన్ హాల్లో జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ తో కలిసి వివిధ శాఖల అభివృద్ధి, సంక్షేమ పనులపై అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఈ సమీక్షా సమావేశంలో డిప్యూటీ సీఎం మాట్లాడూతూ, అధికారులు బాధ్యతగా, జవాబుదారీతనంతో ప్రజలకు సేవ చేయాలన్నారు. గ్రామాల్లో ప్రజలకు తాగునీటి సరఫరా విషయంలో అధికారులు పూర్తి బాధ్యతతో వ్యవహరించాలని, ఎలాంటి అలసత్వాన్ని సహించేది లేదని స్పష్టం చేశారు. త్రాగునీటి సమస్య వస్తే వెంటనే పరిష్కార చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

మధిర నియోజకవర్గంలో 9 స్కూళ్లను ఆధునికీకరించి అన్ని సదుపాయాలతో మోడల్ స్కూళ్లుగా తీర్చిదిద్దాలని 59 కోట్ల 67 లక్షల రూపాయలను మంజూరు చేశామని, ఆధునికీకరణ, సదుపాయాల కల్పన పనులను వేగవంతం చేసి, విద్యార్థులకు త్వరితగతిన అందుబాటులోకి తేవాలన్నారు.రోడ్లు, భవనాల శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన బ్రిడ్జిల నిర్మాణ పనులను ఎలాంటి ఆలస్యం లేకుండా త్వరగా పూర్తి చేసి రవాణా సౌకర్యాన్ని సులభతరం చేయాలన్నారు. బ్రిడ్జిల నిర్మాణం ఆలస్యమైతే ప్రజలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని, చేపట్టిన పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలన్నారు.మెప్మా ఆధ్వర్యంలో మధిర పట్టణంలోని 10,000 మంది మహిళలకు వివిధ రంగాల్లో ఉపాధి, స్వయం ఉపాధి కల్పించేలా నైపుణ్య శిక్షణ అందించేందుకు చర్యలు తీసుకోవాలని డిప్యూటీ సీఎం అన్నారు. ప్రస్తుతం డిమాండ్ ఉన్న పనుల్లో నైపుణ్య శిక్షణ ఇస్తే, మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందుతారని తెలిపారు. రహదారుల విస్తరణ, వివిధ అభివృద్ధి పనులకు అడ్డుగా ఉన్న విద్యుత్ స్తంభాల తరలింపు పనులు వేగంగా సాగేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. స్తంభాల తొలగింపు పనులతో అభివృద్ధి పనులకు ఆటంకం కలగకుండా చూడాలన్నారు.

భూ రీ-సర్వే ప్రక్రియను అత్యంత పారదర్శకంగా, ప్రజా ఫిర్యాదులకు తావులేకుండా వేగవంతంగా పూర్తి చేయాలని డిప్యూటీ సీఎం అన్నారు. రిసర్వే ప్రక్రియ తర్వాత రికార్డుల నమోదు జాగ్రత్తగా పూర్తి చేయాలన్నారు.



నిర్దేశించిన లక్ష్యాలను అధికారులు గడువులోగా పూర్తి చేయాలని, పనుల్లో నాణ్యతా ప్రమాణాలు కచ్చితంగా పాటించాలని డిప్యూటీ సీఎం దిశానిర్దేశం చేశారు.ఈ సమావేశంలో ఎస్పీడీసీఎల్ డైరెక్టర్లు టీ. మధుసూదన్, వీ. మోహన్ రావు, సి ఈ గౌతం రెడ్డి, ఎస్ ఈ శ్రీనివాసా చారి, పీఆర్ ఎస్ ఈ వెంకట్ రెడ్డి, తహశీల్దార్ సునీత ఎలిజబెత్, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సాగర్ ఆయకట్టుకు గోదావరి జలాలు

- పంటలను కాపాడేందుకు చివరి తడికి నీటి విడుదల ..
- మంత్రి తుమ్మల వెల్లడి.
- లిఫ్ట్ ఇరిగేషన్ స్కీములకు విద్యుత్ సరఫరా
- రైతులు ఆందోళన చెందొద్దు..
- నీటిని పొదుపుగా వినియోగించుకోవాలి.
- సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలతో ప్రత్యేక చర్యలు



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ అక్టోబర్ 4( అక్షరం న్యూస్)

తీవ్ర వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో సాగర్ ఆయకట్టు పరిధిలో ఇప్పటికే సాగు చేసిన పంటలను కాపాడేందుకు చివరి తడికి నీటిని విడుదల చేస్తున్నామని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. రైతుల విజ్ఞప్తి మేరకు సీతారామ ప్రాజెక్టు నుంచి గోదావరి జలాలను సాగర్ ఆయకట్టుకు విడుదల చేస్తున్నామని చెప్పారు. పంటలు ఎండిపోకుండా అవసరమైన నీటిని అం దించేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోం దన్నారు.రాష్ట్రంలో విద్యుత్ కొరత ఉన్నప్పటికీ రైతాంగ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని గోదావరి జలాలను విడుదల చేస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. సాగర్ ఆయకట్టుతో పాటు అశ్వారావుపేట, కొత్తగూడెం, పినపాక, వైరా, సత్తుపల్లి నియోజకవర్గాలకు కూడా అదనంగా నీటిని విడుదల చేస్తున్నట్లు తెలిపారు.

### ఆయకట్టు, ప్రాజెక్టులకు నీరు..

పినపాక నియోజకవర్గంలోని తుమ్మల చెరువు ఆయకట్టుకు, అలాగే వైరా ప్రాజెక్టు, వెంగళరాయసాగర్ ప్రాజెక్టు, సింగభూపాలెం ప్రాజెక్టు, లంకాసాగర్ ప్రాజెక్టులకు కూడా గోదావరి జలాలను అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి తెలిపారు. ఆయా ప్రాజెక్టులు, చెరువుల పరిధిలోని ఆయకట్టుకు నీరు అందించి సాగు చేసిన పంటలను కాపాడేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.

### లిఫ్ట్‌లకు విద్యుత్ సరఫరా..

పంటలను కాపాడుకునేందుకు అందుబాటులో ఉన్న అన్ని నీటి వనరులను వినియోగించుకుంటున్నామని తుమ్మల తెలిపారు. లిఫ్ట్ ఇరిగేషన్ స్కీములకు కూడా విద్యుత్ సరఫరా చేయనున్నట్లు పేర్కొన్నారు. లిఫ్ట్‌ల ద్వారా అందుబాటులో ఉన్న నీటిని పొలాలకు అందించి పంటలను కాపాడేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు.

### సీఎం ఆదేశాలతో ప్రత్యేక చర్యలు..

తీవ్ర వర్షాభావ పరిస్థితులు, నీటి లభ్యతలో ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ఉమ్మడి ఖమ్మం జిల్లాలో సాగు చేసిన పంటలను కాపాడేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు నీటిని విడుదల చేస్తున్నట్లు మంత్రి తుమ్మల తెలిపారు. రైతాంగం ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, పంటల పరిరక్షణకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

### నీటిని వృథా చేయొద్దు...

ప్రస్తుతం అందుబాటులో ఉన్న గోదావరి జలాలను రైతులు పొదుపుగా వినియోగించుకోవాలని తుమ్మల సూచించారు. నీటిని వృథా చేయకుండా సద్వినియోగం చేసుకుంటే మరింత విస్తీర్ణంలోని పంటలను కాపాడేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. తీవ్ర వర్షాభావ పరిస్థితుల్లో అందుబాటులో ఉన్న ప్రతి నీటి వనరును సద్వినియోగం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.సాగర్ ఆయకట్టు పరిధిలో ఇప్పటికే వేసిన పంటలకు చివరి తడి అందించడమే లక్ష్యంగా నీటి విడుదల చేపట్టామని మంత్రి స్పష్టం చేశారు. సాగర్ ఆయకట్టుతోపాటు పినపాక నియోజకవర్గంలోని తుమ్మల చెరువు ఆయకట్టు, వైరా, వెంగలరాయ సాగర్, సింగభూపాలెం, లంకాసాగర్ ప్రాజెక్టుల పరిధిలోని ఆయకట్టుకు నీరు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రైతుల పంటలను కాపాడేందుకు నీటి విడుదలతోపాటు లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలకు విద్యుత్ సరఫరా చేసి అన్ని విధాలుగా సహకరిస్తామని తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు.



# కామంచికల్ రోడ్డు ప్రమాద బాధిత కుటుంబాలకు అండగా నిలిచిన మంత్రి పొంగులేటి..




**తీర్థాలలో మూడు కుటుంబాలకు పరామర్శ ..**

ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ అక్టోబర్ 4 (అక్షరం న్యూస్)

ఖమ్మం రూరల్: ఇటీవల వ్యవసాయ కూలి పనులకు వెళ్లి వస్తుండగా.. రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కామంచికల్ గ్రామానికి చెందిన దొంతుసరుపు భారతమ్మ నివాసానికి వెళ్లి రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదివారం నివాళు లర్పించారు. ఆమె కుటుంబ సభ్యులకు రూ. 25 వేలు ఆర్థిక సహాయం అందించారు. అలాగే...ఆ ప్రమాదంలో గాయపడిన మరో 11 మంది కూలీలకు రూ. 5 వేల చొప్పున ఆర్థిక సహాయం అందజేశారు. భవిష్యత్తులోనూ ఈ కుటుంబాలకు తన వంతు సహకారం అందిస్తూ.. ఉండగా నిలుస్తానని అభయం ఇచ్చారు.తీర్థాల గ్రామంలో: ఇటీవలి కాలంలో వివిధ కారణాలతో చనిపోయిన బానోత్ శాంత,

ఎస్ కే. అశ్వాన్, శీతల నాగరాజు ఇళ్లకు వెళ్లి.. వారి చిత్రపటాల వద్ద మంత్రి పొంగులేటి నివాళులర్పించారు. మృతుల కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమాల్లో..: కాంగ్రెస్ మండల అధ్యక్షులు తోట వీరభద్రం, పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు కళ్లెం వెంకటరెడ్డి, నాయకులు ప్రతాపనేని రఘు, బోడా వెంకన్న, కిరణ్ కుమార్ నాయక్, పలువురు ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.





## కంటిని కాపాడుకోండి



మధుమేహం అనగానే చాలామందికి రక్తంలో చకెర స్థాయులు, ఆహార నియమాలు, గుండె లేదా కిడ్నీ సమస్యలే గుర్తొస్తాయి. కానీ, ఈ మహమ్మారి కంటి చూపును కూడా గుల్ల చేస్తుందనే విషయాన్ని చాలామంది గుర్తించరు. డయాబెటిస్ వల్ల కంటి లోపల తీవ్రమైన నష్టం జరుగుతుంది. ఇండియన్ జర్నల్ ఆఫ్ క్లినికల్ అండ్ ఎక్స్‌పెరిమెంటల్ ఆప్తమాలజీ నిర్వహించిన ఒక అధ్యయనంలో ఈ దిగ్భ్రాంతికర నిజాలు వెల్లడయ్యాయి. కంటి చూపు బాగుంది కదా అని భావిస్తూ, దాదాపు 60 శాతానికి పైగా బాధితులు కంటి పరీక్షలను పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నారని ఈ పరిశోధన పేర్కొంది. డయాబెటిస్ వల్ల వచ్చే కంటి సమస్యలు ఎలాంటి నొప్పి లేదా చూపులో మార్పులు లేకుండానే ఏళ్ల తరబడి లోపల పెరిగిపోతుంటాయి. నగరాల్లోని ఐటీ ప్రొఫెషనల్స్, మధ్య వయసులు, యువతలో షుగర్ వ్యాధి వేగంగా విస్తరిస్తున్నది. సాధారణంగా మధుమేహ బాధితులు బ్లడ్, షుగర్ లెవెల్స్ తరచూ చెక్ చేయించుకుంటారు కానీ, కంటి పరీక్షల జోలికి వెళ్లరు. చూపు మసకబారడం, కళ్ల ముందు నల్లటి చుకలు రావడం లేదా చదవడంలో ఇబ్బంది తలెత్తే వరకు కంటి వైద్యుడిని సంప్రదించరు. ఇలాంటి లక్షణాలు బయటపడే సమయానికే జరగాల్సిన నష్టం జరిగిపోతుందని వైద్యులు హెచ్చరిస్తున్నారు.

రక్తంలో చకెర స్థాయులు దీర్ఘకాలంపాటు నియంత్రణలో లేనప్పుడు, అవి కంటి లోపల ఉండే సూక్ష్మ రక్తనాళాలను దెబ్బతీస్తాయి. మనం స్పష్టంగా చూడటానికి కారణమైన రెటీనా సక్రమంగా పనిచేయాలంటే ఈ రక్తనాళాలే ఆధారం. షుగర్ తీవ్రత వల్ల ఈ నాళాలు బలహీనపడటం, వాపు రావడం లేదా రక్తం కారడం జరుగుతుంది. ప్రారంభ దశలో దీనివల్ల ఎలాంటి స్పష్టమైన హెచ్చరికలు ఉండవు. లోపల నష్టం జరుగుతున్నా సరే, బాధితుడు ఎప్పటిలాగే చదవడం, డ్రైవింగ్ చేయడం వంటి పనులు చేసుకోగలడు. మధుమేహం వల్ల కంటి శుక్లాలు, గ్లకోమాతో పాటు రెటీనా మధ్య భాగంలో వాపు వచ్చే ప్రమాదం ఉంది. దీనిని డయాబెటిక్ మాక్యులర్ ఎడెమా అని పిలుస్తారు. ఈ సమస్యలు ముదిరితే చిన్న అక్షరాలు చదవడం, ఫోన్ వాడటం, మనుషుల ముఖాలను గుర్తుపట్టడం, రాత్రి పూట డ్రైవింగ్ చేయడం కష్టంగా మారుతుంది. అందుకే చూపు మసకబారే వరకు వేచి చూడకుండా ముందే జాగ్రత్త పడాలి. కంటి చూపు బాగున్నంత మాత్రాన కళ్లు ఆరోగ్యంగా ఉన్నాయని అనుకోవడం పెద్ద పొరపాటు. చూపు స్పష్టంగా ఉన్నవారిలో కూడా డయాబెటిక్ రెటినోపతి అంతర్గతంగా ఉండే అవకాశం ఉంది. క్రమం తప్పకుండా రెటీనా పరీక్షలు చేయించుకోవడం ద్వారా కంటి లోపలి మార్పులను ముందే పసిగట్టవచ్చు. సరైన సమయంలో చికిత్స ప్రారంభించి, షుగర్ లెవెల్స్ అదుపులో ఉంచుకుంటే చూపు కోల్పోయే ప్రమాదాన్ని పూర్తిగా నివారించ వచ్చు. డయాబెటిస్ నిర్వహణ అంటే కేవలం బ్లడ్ టెస్టులు, ఇన్సులిన్, మాత్రలకే పరిమితం కాకూడదు. మూడు నెలలకొక సారి చేయించుకునే హెచ్‌బీఏ1సీ పరీక్ష ఎంత ముఖ్యమో, రెటీనా పరీక్ష కూడా అంతే ప్రధానం అని గ్రహించాలి.

. షుగర్ ఉన్నవారు ఏటా కనీసం ఒకసారైనా పూర్తి కంటి పరీక్ష చేయించుకోవడం తప్పనిసరి. ఇంట్లోని వృద్ధులను ముందస్తు పరీక్షలకు తీసుకెళ్లడంలో కుటుంబ సభ్యులు చొరవ చూపాలి. ఏటా చేయించుకునే ఒకే ఒక సాధారణ కంటి పరీక్ష.. జీవితాంతం వెలుగును కాపాడుతుందనే సత్యాన్ని గ్రహించాలి.

### అతివా.. జాగ్రత్త!

యువతులను టైప్-2 డయాబెటిస్ వెంటాడుతున్నది. గతంతో పోలిస్తే.. చక్కెర వ్యాధి బారినపడుతున్న వారి సంఖ్య క్రమంగా పెరుగుతున్నది. 'డయాబెటిస్ యూకే' ప్రచురించిన తాజా అధ్యయనం, ఈ విషయాన్ని బయటపెట్టింది. 2017 -- 2024 మధ్య కాలంలో, 40 ఏళ్లలోపు మహిళల్లో టైప్-2 డయాబెటిస్ నిర్ధారణ అయిన వారి సంఖ్య 47 శాతం పెరిగిందని ఈ అధ్యయనం వెల్లడించింది. ఇక 40-79 ఏళ్ల మధ్య వయసు గల మహిళల్లో 22 శాతం, 40 ఏళ్లలోపు పురుషులలో 34 శాతం పెరిగినట్లు తేల్చింది. గత కొన్నేళ్లుగా ప్రపంచవ్యాప్తంగా టైప్-2 మధుమేహం కేసులలో తీవ్రమైన పెరుగుదల నమోదవుతున్నదని నిపుణులు చెబుతున్నారు. అయితే, వృద్ధులతో పోలిస్తే టైప్-2 మధుమేహం ఆడవాళ్లలో చాలా వేగంగా పెరుగుతున్నదని పరిశోధకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గర్భధారణ సమయంలో వచ్చే 'గెస్టేషనల్ డయాబెటిస్' ఇందుకు ప్రధాన కారణమని చెబుతున్నారు. గర్భిణుల్లో సాధారణంగా కనిపించే డయాబెటిస్.. ప్రసవానంతరం తగ్గిపోతుంది. కానీ, గెస్టేషనల్ డయాబెటిస్ వచ్చినవారిలో 11 శాతం మందికి ఐదేళ్లలోపే ప్రీడయాబెటిస్ వచ్చేస్తున్నదట. పదేళ్లలోపు 15 శాతం మందిని పూర్తిస్థాయి టైప్-2 మధుమేహం చుట్టుముడుతున్నదట. అంతేకాకుండా.. గెస్టేషనల్ డయాబెటిస్‌కు గురైన మహిళల్లో 57 శాతం మంది మాత్రమే వార్షిక హెచ్‌బీఏ1సీ పరీక్షలు చేయించుకుంటున్నారట. ఇలా వైద్య పరీక్షలకు దూరంగా ఉండటం కూడా ప్రమాదాన్ని పెంచుతున్నదని అధ్యయనకారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇక సర్వేలో పాల్గొన్న మహిళల్లో 33 శాతం కన్నా ఎక్కువ మంది.. ప్రసవం తర్వాత ఆరోగ్య సంరక్షణ సేవలకు దూరమైనట్లు చెప్పుకొచ్చారు. టైప్-2 మధుమేహం కేవలం వృద్ధులకు మాత్రమే వస్తుందని భావించేవారు. కానీ, ఇప్పుడు 40 ఏళ్లలోపు వారిలోనే ఎక్కువగా కనిపిస్తున్నది. అంతేకాకుండా యువతలో టైప్-2 మధుమేహం మరింత తీవ్రంగా మారి.. గుండెపోటు, పక్షవాతం లాంటి ఆరోగ్య సమస్యలకు దారితీసే ప్రమాదం ఉన్నదని నిపుణులు హెచ్చరిస్తున్నారు. అందుకే, గెస్టేషనల్ డయాబెటిస్‌ను ఒక మేల్కొలుపుగా భావించాలనీ, ప్రసవానంతర సంరక్షణలోని లోపాలను సరిదిద్దుకోవాలని సూచిస్తున్నారు. తద్వారా టైప్-2 డయాబెటిస్ రాకముందే.. దానిని నివారించడానికి అవసరమైన పరీక్షలు, జీవనశైలిని అలవాటు చేసుకోవాలని అంటున్నారు.

# ఫహద్ ఫాజిల్ ఫాంటసీ ప్రయోగం ఎలా ఉందంటే?

**'డోంట్ ట్రబుల్ ది ట్రబుల్' రివ్యూ..**



మలయాళ స్టార్ నటుడు ఫహద్ ఫాజిల్ తొలిసారిగా ప్రధాన పాత్రలో నటించిన తెలుగు చిత్రం 'డోంట్ ట్రబుల్ ది ట్రబుల్'. అగ్ర దర్శకుడు ఎస్.ఎస్.రాజమౌళి సమర్పకుడిగా వ్యవహరించడం, టాలీవుడ్ ప్రముఖ హీరోలు ప్రచారంలో పాలుపంచుకోవడంతో ఈ సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. మరి ఈ ఫాంటసీ థ్రిల్లర్ నేడు విడుదల కాగా.. ప్రేక్షకులను ఏ మేరకు అలరించిందో ఈ రివ్యూలో చూద్దాం.

### కథ

హైదరాబాద్‌లో అంబులెన్స్ నడుపుకుంటూ జీవించే సూరి (ఫహద్ ఫాజిల్) ఒక అనాథ. ఎప్పుడు ఏదో ఒకలా డబ్బు సంపాదించాలనే ఆలోచనలో ఉండే అతడు, ఓ పందెంలో మోసం చేసి పాతబస్తీ డాన్ అస్లాం భాయ్ (మహేశ్ మంజ్రేకర్) గ్యాంగ్‌తో చిక్కుల్లో పడతాడు. వాళ్లకు రూ.25 లక్షలు ఇవ్వాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. ఈ సమస్య నుంచి బయటపడటానికి సూరి ఒక సంపన్న కుటుంబానికి చెందిన చిన్నారి దివ్య (సారా పాలేకర్)ను కిడ్నాప్ చేయాలని ప్లాన్ చేస్తాడు. అయితే దివ్య తన తల్లిదండ్రులను తానే మాయం చేశానని చెప్పడం, వారి దగ్గరకు తనను తీసుకెళ్లాలని కోరడంతో కథ కీలక మలుపు తిరుగుతుంది. అసలు దివ్య ఎవరు? సూరి వేసిన కిడ్నాప్ నాటకం ఫలించిందా? చివరికి ఈ కథ ఎలాంటి ముగింపునకు చేరింది? అనేది అసలు కథ.

### విశ్లేషణ

చిన్నారులను, పెద్దలను ఒకేలా అలరించే ఫాంటసీ కథలను తెరకెక్కించడం చాలా కష్టం. ఈ చిత్రంలో దర్శకుడు శశాంక్ యేలేటి ఒక కొత్త నేపథ్యాన్ని ఎంచుకున్నారు. భావోద్వేగాలు, హాస్యం కలగలిపిన ఈ ఫాంటసీ కాన్సెప్ట్ చిన్నారులను బాగా ఆకట్టుకుంటుంది. అయితే సినిమా ప్రారంభ సన్నివేశాలు సూరి పాత్రను పరిచయం చేయడానికే ఎక్కువ సమయం తీసుకోవడంతో కొద్దిగా సాగదీతగా అనిపిస్తాయి. చిన్నారి దివ్య ఎంట్రీ తర్వాత కథ కొంత వేగమందుకుంటుంది. విరామ సంభాషణల వద్ద వచ్చే ట్విస్ట్ మరియు కామెడీ సన్నివేశాలు పర్వాలేదనిపిస్తాయి. ద్వితీయార్ధంలో భావోద్వేగాలకు పెద్దపీట వేసినప్పటికీ, కొన్ని రోడ్డు ప్రమాదాలు మరియు నాటకీయ సన్నివేశాలు తర్కానికి అందనట్లుగా అనిపిస్తాయి. తెలుగు ప్రేక్షకులకు ఈ తరహా ఫాంటసీలు కొత్తగా అనిపించినా, కొన్ని సన్నివేశాల స్క్రీన్ ప్లేపై మరింత కసరత్తు చేసి ఉంటే సినిమా స్థాయి మరింత మెరుగ్గా ఉండేది.

### నటీనటులు

సూరి పాత్రలో ఫహద్ తనదైన అభినయంతో ఆకట్టుకున్నారు. సాధారణ స్వార్థపరుడైన వ్యక్తి నుంచి మంచి వైపునకు మారే ప్రయాణంలో ఆయన నటన సహజంగా ఉంది. అయితే తెలుగు సంభాషణలు పలికే విషయంలో ఆయన ఇంకొంత మెరుగుపడాల్సి ఉంది. సారా పాలేకర్ చిన్నారి దివ్య పాత్రలో ఎంతో ముద్దుగా నటించి, సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలిచింది. వెంకటేశ్ కాకుమాను, మహేశ్ మంజ్రేకర్, సుబ్బరాజు తమ పాత్రలకు పూర్తి న్యాయం చేశారు.
సాంకేతిక వర్గం: కాలభైరవ అందించిన నేపథ్య సంగీతం సినిమా మూడ్‌ను ఎలివేట్ చేసింది. బ్రాడ్ ఫ్రాన్సిస్ కెమెరా పనితనం, ప్రొడక్షన్ డిజైన్ చాలా రిచ్‌గా ఉన్నాయి. రాజమౌళి సమర్పణ విలువలు సినిమాకు అదనపు బలాన్ని చేకూర్చాయి.
చివరిగా కొత్త తరహా ఫాంటసీ కథలను, భిన్నమైన ప్రయోగాలను ఇష్టపడేవారికి ఈ చిత్రం నచ్చుతుంది. రెగ్యులర్ కమర్షియల్ సినిమాలకు భిన్నంగా సాగే ఈ భావోద్వేగ ప్రయాణం ఓసారి చూడదగ్గది.

# ధోనీ సలహాతో భారత్‌ను ఓడించా.. షాయ్ హోప్..!

నామమాత్రమైన మూడో వన్డేలో అద్భుత శతకంతో క్వీన్‌స్లీప్ తప్పించాడు వెస్టిండీస్ కెప్టెన్ షాయ్ హోప్(రాష్ట్రుఱ ఎశీజూవ). భారత బౌలర్లను కాచుకొని అజేయంగా నిలిచి అతడు జట్టును గెలిపించిన తీరుపై ప్రశంసలు కురుస్తున్నాయి. మ్యాచ్ అనంతరం బహుమతి ప్రదానం సందర్భంగా హోప్ మాట్లాడుతూ.. భారత మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోనీ(మీూ ఱష్ట్రశీఅఱ) సలహాతోనే టీమిండియాను ఓడించానని చెప్పాడు. కొన్ని రోజుల క్రితం ధోనీ చెప్పిన మాటలే తనను మ్యాచ్ విన్నర్‌ను చేశాయని వెల్లడించాడీ విండీస్ సారథి.వరసగా రెండో వన్డేల్లో కంగుతిన్న వెస్టిండీస్ ఛండీగఢ్‌లో గొప్పగా పోరాడింది. కెప్టెన్ షాయ్ హోప్(162 నాటౌట్) సూపర్ సెంచరీతో కదంతొక్కగా వైట్‌వాష్ తప్పించుకుంది విండీస్. భారత బౌలర్ల సహనాన్ని పరీక్షిస్తూ క్రీజులో పాతుకుపోయిన హోప్.. ఇన్నింగ్స్ నిర్మించిన తీరు, రన్‌రేటు తగ్గకుండా గేర్ మార్చి ఆడిన విధానం గొప్పగా ఉంది. ఒకప్పుడు చిన్న స్కోర్లకే వెనుదిరిగే అతడిని 'ఈమధ్య భారీ స్కోర్లతో రాణించడానికి కారణం ఏంటీ?' అని అడుగగా.. ఎంఎస్ ధోనీ పేరు చెప్పాడు.'ఓసారి ధోనీతో గొప్ప సంభాషణ జరిగింది. నీవు అనుకునేదానికంటే ఎక్కువ సమయం నీకు ఉంటుంది. అందుకు చివరి ఫలితం గురించి ఎక్కువగా ఆలోచించకు. క్రీజులో ఉండి పరుగులు సాధించు. నీ స్టయిల్లో లక్ష్యాన్ని తగ్గిస్తూ వెళ్లు. ఆఖర్లో బౌండరీలపై దృష్టి పెట్టు అని ధోనీ నాకు సలహా ఇచ్చాడు' అని హోప్ వెల్లడించాడు. అంతేకాదు భారత జట్టు స్లో ఓవర్ రేటు కూడా విండీస్‌కు కలిసొచ్చిందని అతడు తెలిపాడు. మ్యాచ్‌లో టీమిండియా ఎన్ని ఓవర్లు వెనకబడి ఉందో తెలిసింది. దాంతో, మరో ఫీల్డర్‌ను వలయంలో పెడతారని అనుకున్నా. వలయంలో ఐదుగురు ఫీల్డర్లు మాత్రమే ఉన్నప్పుడు పరుగులను నియంత్రించడం అసాధ్యం. సో.. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని డెత్ ఓవర్లలో బౌండరీలతో చెలరేగా అని హోప్ పేర్కొన్నాడు. మూడు వన్డేల్లో 112.09 స్ట్రయిక్ రేటుతో రెండు సెంచరీలతో కలిపి 278 పరుగులు సాధించాడు.

# 216 మందికి రూ.1.02 కోట్ల సాయం..





- **కళ్యాణ లక్ష్మి, సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ అక్టోబర్ 4 (అక్షరం న్యూస్)
ఖమ్మం:పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తోందని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఖమ్మంలోని తన క్యాంపు కార్యాలయంలో ఆదివారం ఏదులాపురం మున్సిపాలిటీ, ఖమ్మం రూరల్ మండలానికి చెందిన లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్, ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కులను పంపిణీ చేశారు.

ఖమ్మం రూరల్ మండలంలో 51 మంది లబ్ధిదారులకు రూ.50,05,500 విలువైన కల్యాణలక్ష్మి చెక్కులను అందజేశారు. అలాగే ఏదులాపురం మున్సిపాలిటీలో 70 మంది సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు రూ.23,66,500, ఖమ్మం రూరల్ మండలంలో 95 మందికి రూ.28, 79,000 విలువైన చెక్కులను పంపిణీ చేశారు.కల్యాణలక్ష్మి, సీఎంఆర్ఎఫ్ పథకాల ద్వారా మొత్తం 216 మంది లబ్ధిదారులకు రూ.1,02,51,000 మేర ఆర్థిక సాయం అందింది. సీఎంఆర్ఎఫ్ కిందనే 165 మందికి రూ.52,45,500 విలువైన చెక్కులు పంపిణీ చేయగా.. వారంతా మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.

ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. కార్పొరేట్, ప్రైవేట్ ఆసుపత్రుల్లో అత్యవసర వైద్య చికిత్స పొందిన పేదలు, మధ్యతరగతి ప్రజలకు సీఎంఆర్ఎఫ్ ఎంతోఉపయోగపడుతుందన్నారు. తమది ప్రజా ప్రభుత్వమని, గత పాలకుల కంటే రెండు మూడు రెట్లు ప్రజలకు లబ్ధి కలిగేలా సంక్షేమ పథకాలను అందిస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో..: మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఖమ్మం రూరల్ మండల అధ్యక్షులు తోట వీరభద్రం, ఏదులాపురం మున్సిపాలిటీ అధ్యక్షులు బానోత్ కిషోర్ నాయక్, పలువురు ప్రజాప్రతి నిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




# ఉల్లాసంగా జిల్లా సబ్ జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్..





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగూడెం అక్టోబర్ 4 (అక్షరం న్యూస్)

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా సబ్ జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్ ను,ప్రకాశం స్టేడియం, కొత్తగూడెం లో నిర్వహించిన ఈ పోటీలకు రాష్ట్ర క్రాంగ్రెస్ జనరల్ సెక్రటరీ నాగ సీతరాములు ముఖ్య అతిథిగా హాజరై ఒలింపిక్ జెండా ఊపి పరుగు పందెం పోటీలను ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలురతో పాటు బాలికలు కూడా అధిక సంఖ్యలో అథ్లెటిక్స్‌లో పాల్గొని రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పతకాలు సాధించాలని ఆకాంక్షించారు. జిల్లా నలుమూలల నుంచి సుమారు 300 మంది క్రీడాకారులు పాల్గొనడం ఆనందదాయకమని, ఎండను సైతం లెక్కచేయకుండా క్రీడాకారులు ఉత్సాహంగా పోటీల్లో పాల్గొనడం అభినందనీయమని తెలిపారు. ఐటిడిఏ స్పోర్ట్స్ ఆఫీసర్ గోపాలరావు మాట్లాడుతూ వరుసగా రాష్ట్ర ఛాంపియన్లుగా భద్రాద్రి జిల్లా అత్లెట్లు నిలుస్తుండటం గర్వకారణమని, అదే స్ఫూర్తితో రాబోయే రాష్ట్ర స్థాయి పోటీల్లోనూ ప్రతిభ కనబరిచి జిల్లా ఖ్యాతిని జాతీయ స్థాయి కి పెంచాలని కోరారు.

జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యదర్శి కే. మహీధర్ మాట్లాడుతూ ఈ పోటీల్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను నవంబర్ లో హైదరాబాద్ లో జరగబోవు జాతీయ అంతర్ జిల్లా అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్ పోటీలకు మరియు ఈ నెల 11 న అసఫిబాద్ లో జరగనున్న తెలంగాణ రాష్ట్ర సబ్ జూనియర్ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్ పోటీలకు పంపనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమం లో సీనియర్ క్రీడాకారుడు ఎండీ. బాబ్జి ని అసోసియేషన్ సభ్యులు ఘనంగా సన్మానం చేశారు.అథ్లెటిక్స్ ఫెడరేషన్ అఫ్ ఇండియా అబ్జర్వర్ గా మందుల వెంకటేశ్వర్లు వ్యవహరించారగ,అథ్లెటిక్స్ కోచ్ డి. మల్లికార్జున్ రావు ఆధ్వర్యంలో అథ్లెటిక్స్ కోచ్‌లు ఎం. నాగరాజు,పి. నాగేందర్, జె. గిరి ప్రసాద్,సక్. రియాజ్ పాషా, కిన్నెరసాని ప్రసాద్ లు నిర్వహించాగ .ఈ సందర్భంగా ఐ టీ డి ఎ అసిస్టెంట్ స్పోర్ట్స్ ఆఫీసర్ వెంకట్ నారాయణ, ఈశ్వర్ మరియు జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ట్రెసరర్ బి.హనుమంతరావు,మాస్టర్ అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్షులు మంజులాల్ తదితరులు పాల్గొన్నారు.




# ఘనంగా ఆసియా క్రీడల ముగింపు వేడుకలు..

### 21 స్వర్ణాలతో నాలుగో స్థానంలో భారత్!

ప్రతిష్ఠాత్మక ఆసియా క్రీడలు-2026కు తెరపడింది. జపాన్‌లో ని అయిచి-నగోయా వేదికగా సెప్టెంబర్ 19న ప్రారంభమైన 20వ ఆసియా క్రీడలు.. ఆదివారం ముగిశాయి. మిజుహో పార్క్ అథ్లెటిక్ స్టేడియంలో జరిగిన ముగింపు వేడుకల్లో ఆసియా ఒలింపిక్ కౌన్సిల్ అధ్యక్షుడు షేక్ జోయాన్ బిన్ హమద్ అల్ థానీ క్రీడలు ముగిసినట్లు అధికారికంగా ప్రకటించారు. 'వన్ ఏషియా' థీమ్‌తో ముగింపు వేడుకలు నిర్వహించారు. 2030 ఆసియా క్రీడలకు ఆతిథ్యమివ్వనున్న ఖతార్‌లోని దోహాకు బ్యాటన్‌ను అప్పగించారు.
భారత్‌కు నాలుగో స్థానం
ఈ ఆసియా క్రీడల్లో భారత్ మొత్తం 85 పతకాలు సాధించింది. ఇందులో 21 స్వర్ణాలు, 27 రజతాలు, 37 కాంస్య పతకాలు ఉన్నాయి. దీంతో పతకాల పట్టికలో భారత్ నాలుగో స్థానంలో నిలిచింది. గత ఆసియా క్రీడల్లో 106 పతకాలు సాధించిన భారత్.. ఈసారి 85 పతకాలకే పరిమితమైంది. అయితే గత క్రీడల్లోనూ భారత్ నాలుగో స్థానంలోనే నిలిచింది. చైనా 341 పతకాలతో అగ్రస్థానంలో నిలిచింది. ఇందులో ఏకంగా 169 స్వర్ణాలు ఉన్నాయి. జపాన్ 269 పతకాలతో రెండో స్థానంలో ఉండగా.. దక్షిణ కొరియా 150 పతకాలతో మూడో స్థానాన్ని దక్కించుకుంది.

### భారత్ తరపున నీరూ దండా..

ముగింపు వేడుకల్లో భారత్ తరపున షూటర్ నీరూ దండా పతాకధారిగా వ్యవహరించింది. అయిచి-నగోయా క్రీడల్లో ఆమె రెండు స్వర్ణాలు, ఒక రజత పతకాన్ని సాధించి భారత తరపున ప్రత్యేకంగా నిలిచింది. ఈ ఆసియా క్రీడల్లో దాదాపు 17 వేల మంది క్రీడాకారులు, అధికారులు పాల్గొన్నారు. మొత్తం 469 స్వర్ణ పతకాల ఈవెంట్లు నిర్వహించారు. టోక్యో నుంచి ఒసాకా వరకు పలు ప్రాంతాల్లో పోటీలు జరిగాయి. మొత్తం 43 క్రీడాంశాల్లో పోటీలు నిర్వహించారు. పాడెల్, మిక్స్‌డ్ మార్షల్ ఆర్ట్స్, టెక్‌బాల్, సర్ఫింగ్ వంటి క్రీడలు తొలిసారిగా ఆసియా క్రీడల్లో చోటు దక్కించుకున్నాయి.

## సబలెంకాకు షాక్.. సెమీస్‌కు నొవాక్

బీజింగ్ : చైనా ఓపెన్ డబ్ల్యూటీఏ1000 టోర్నమెంట్‌లో ప్రపంచ రెండో ర్యాంకర్, నాలుగు గ్రాండ్‌స్లామ్స్ చాంపియన్ అరీనా సబలెంకాకు షాక్ తగిలింది. మూడో రౌండ్‌లోనే టోర్నీ నుంచి వైదొలిగింది. ఆదివారం జరిగిన పోరులో చెక్ రిపబ్లిక్ అమ్మాయి, 34వ ర్యాంకర్ నిబార్టుంకోవా 6-4, 6-3తో సబలెంకాను ఓడించి సంచలనం సృష్టించింది.మరో మ్యాచ్‌లో రష్యా స్టార్ మీరా ఆంద్రీవా 6-4, 6-1తో కుదెర్మెతోవాను ఓడించి ముందం జ వేసింది. మరోవైపు పురుషుల సింగిల్స్ క్వార్టర్స్‌లో సెర్బియా లెజెండ్ నొవాక్ జొకోవిచ్ 4-6, 6-4, 6-4తో టాప్ సీడ్, యూఎస్ ఓపెన్ విన్నర్ జ్వెరెవ్ (జర్మనీ)ని ఓడించి సెమీస్ చేరాడు.

## ఇరానీ కప్ రెస్టాఫ్ ఇండియాదే.. జమ్మూపై ఘన విజయం

**ముకేశ్, ఆకాశ్ దీప్ విజృంభణ**



శ్రీనగర్ : పేసర్లు ముకేశ్ కుమార్ (6/33), ఆకాశ్ దీప్ (3/25) ఖతర్నాక్ బౌలింగ్‌తో విరుచుకుపడటంతో రంజీ ట్రోఫీ చాంపియన్ జమ్మూ కాశ్మీర్‌ను చిత్తు చేసిన రెస్టాఫ్ ఇండియా ప్రతిష్టాత్మక ఇరానీ కప్‌ను కైవసం చేసుకుంది. నాలుగు రోజుల్లోనే ముగిసిన ఈ పోరులో రిషబ్ పంత్ కెప్టెన్సీలోని రెస్ట్ టీమ్ 167 పరుగుల తేడాతో ఘన విజయం సాధిం చింది. ఆదివారం 279 పరుగుల విజయలక్ష్యంతో బరిలోకి దిగిన జమ్మూ.. రెస్ట్ బౌలర్ల దెబ్బకు 111 పరుగులకే కుప్పకూలింది. ఓపెనర్లు శుభమ్ ఖజూరియా (36), ఖమ్రాన్ ఇక్బాల్ (32) తొలి వికెట్‌కు 54 పరుగులు జోడించి మంచి ఆరంభాన్ని ఇవ్వగా లంచ్ సమయానికి 89/3 తో కాస్త మెరుగ్గానే నిలిచిన జమ్మూను రెండో సెషన్‌లో ముకేశ్, ఆకాశ్ దెబ్బకొట్టారు. 22 పరుగుల వ్యవధిలోనే చివరి 6 వికెట్లను పడగొట్టారు. జట్టులో ఎనిమిది మంది బ్యాటర్లు సింగిల్ డిజిట్‌కే పరిమితం అయ్యారు. స్మరణ్ రవిచంద్రన్ ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్‌గా నిలిచాడు.

## వీరేంద్ర సెహ్వాగ్ తనయుడు ఆర్యవీర్‌కు కీలక బాధ్యత



టీమిండియా క్రికెట్ దిగ్గజం, విధ్వంసకర ఓపెనర్ వీరేందర్ సెహ్వాగ్ తనయుడు ఆర్యవీర్ సెహ్వాగ్ భారత దేశవాళీ క్రికెట్‌లో మరో కీలక ముందడుగు వేశాడు. 2026-27 దేశవాళీ సీజన్‌కు గాను ప్రతిష్ఠాత్మక వినూ మన్కడ్ ట్రోఫీ వన్డే టోర్నీలో పాల్గొనే ఢిల్లీ అండర్-19 జట్టు కెప్టెన్‌గా 18 ఏళ్ల ఆర్యవీర్ ఎంపికయ్యాడు. తన తండ్రిలాగే ఓపెనర్‌గా రాణిస్తున్న ఆర్యవీర్‌కు నాయకత్వ బాధ్యతలు అప్పగించడంపై క్రికెట్ అభిమానులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల ఆస్ట్రేలియా అండర్-19 జట్టుతో జరిగిన మూడు వన్డేల సిరీస్‌లో భారత్ 3-0తో సిరీస్ కైవసం చేసుకోవడంలో ఆర్యవీర్ కీలక పాత్ర పోషించాడు. రాజ్‌కోట్ వేదికగా జరిగిన ఈ మ్యాచ్‌లలో (28, 47, 34 పరుగులు) స్థిరమైన ప్రదర్శన చేసి అందరి దృష్టినీ ఆకర్షించాడు. ఆ సిరీస్ విజయంతో లభించిన ఆత్మవిశ్వాసంతో ఇప్పుడు ఢిల్లీ జట్టును ముందుండి నడిపించేందుకు సిద్ధమయ్యాడు. అంతకుముందు.. ఢిల్లీ ప్రీమియర్ లీగ్ లో (ఇూా) వెస్ట్ ఢిల్లీ లయన్స్ తరఫున ఆడి సత్తా చాటిన ఆర్యవీర్, 2024 కూచ్ బిహార్ ట్రోఫీలో మేఘాలయపై ఏకంగా 297 పరుగుల భారీ ఇన్ని ంగ్స్ ఆడి వెలుగులోకి వచ్చాడు. మైదానంలో నిలకడైన బ్యాటిం గ్, దూకు డుగా ఆడే నైపుణ్యంతో తండ్రి వారసత్వాన్ని సమర్థంగా కొనసాగి స్తున్నా డు. వినూ మన్కడ్ ట్రోఫీలో కూడా ఢిల్లీ జట్టును విజేతగా నిలిపి, త్వరలో నేజాతీయజట్టులోకిఅడుగుపెట్టాలనిఈ యువఓపెనర్ భావిస్తున్నాడు.

## వన్డే ప్రపంచ కప్.. వచ్చే ఏడాది అత్యంత కీలకం: కేఎల్ రాహుల్

వెస్టిండీస్‌తో జరిగిన మూడు వన్డేల సిరీస్‌ను భారత్ 2-1 తేడాతో కైవసం చేసుకుంది. అయితే మూడో వన్డేలో భారత స్టార్ బ్యాటర్ కేఎల్ రాహుల్ 129 పరుగులతో చెలరేగిన సంగతి తెలిసిందే. అయినప్పటికీ టీమిండియాపై వెస్టిండీస్ విజయం సాధించింది. అయితే తాను ఆడిన నాక్‌పై కేఎల్ రాహుల్ స్పందించాడు. వచ్చే ఏడాది జరగనున్న వన్డే ప్రపంచ కప్‌లో భారత జట్టు ప్రణాళికలను వెల్లడించాడు.'129 పరుగులు చేయడం ఆనందంగా అనిపించింది. కానీ సిరీస్‌ను కూడా క్లీన్ స్వీప్ చేసి ఉంటే ఆ సంతోషం ఇంకా ఎక్కువగా ఉండేది. అయినప్పటికీ క్రీజులో ఎక్కువ సేపు బ్యాటింగ్ చేయాలనుకున్నా. మిడిలార్డర్‌లో చివరి సారిగా జనవరిలో న్యూజిలాండ్‌పై సుదీర్ఘంగా బ్యాటింగ్ చేశా. ఆ తర్వాత పెద్దగా అవకాశం రాలేదు. 2027లో వన్డే ప్రపంచకప్ జరగనున్న నేపథ్యంలో ప్రస్తుతం జరుగుతున్న సిరీస్‌లు నాకు ఎంతో ఉపయోగపడుతున్నాయి.

# జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పీఠం ఎవరికి దక్కెనో...

**• -ఈ సారైనా రఘునాథపల్లికి అవకాశం లబించేనా..**



జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) అక్టోబర్ 04:అరుగాలం కష్టపడి అన్నదాతలు పండించిన పంటలకు ప్రభుత్వం నుండి లభించే ప్రయోజనాలు దళారలకు చెందకుండ ఉండేందుకు ప్రభుత్వం వ్యవసాయ మార్కెట్ కమిటీలను ఏర్పాటు చేసిన విషయం అందరికి తెలిసిం దే... జనగామ జిల్లా కేంద్రంలోని స్పెషల్ గ్రేడ్ మార్కెట్ కమిటి నూతన కమిటీని త్వరలో ఎంపిక చేయనున్న తరుణంలో చైర్మన్ పదవికి పోటీ నెలకొంది. జనగామ వ్యవసాయ మార్కెట్



కమిటి చైర్మన్ పదవి రోస్టర్ పద్ధతిలో ఈ సారి జనరలు కేటాయించడంతో కాంగ్రెస్ కు చెందిన జనగామ, స్టేషన్ఘనపూర్ నియోజకవర్గాల జనరల్ (రెడ్డి, ఇతర వర్గాల) నాయకులు గాడ్ ఫాదర్ ల ద్వారా చైర్మన్ పదవిని దక్కించుకునేందుకు పావులు కదుపుతున్నారు. జనగామ వ్యవసాయ మార్కెట్ పరిధిలో జనగామ పట్టణంతో పాటు జనగామ మండలంలోని గ్రామాలు, స్టేషన్ ఘనాపూర్ నియోజకవర్గంలోని రఘునాథపల్లి,లింగాలఘణపురం మండలాలు ఉన్నాయి...మార్కెట్ చైర్మన్ పదవి ఆశించే అభ్యర్థులను జనగామ, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యేలు - సిఫార్సు చేయాల్సి ఉంటుంది. జనగామ నియోజకవర్గంలో బీఆర్ఎస్ కు చెందిన ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ఉన్నారు. జనగామలో కాంగ్రెస్ ఎమ్మెల్యే లేకపోవడంతో పాటు గతంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గా కాంగ్రెస్ కు చెందిన బనుక శివరాజ్ యాదవ్ అప్పటి జిల్లా కాంగ్రెస్ అద్యక్షుడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆశీస్సులతో నియమితులైన విషయం విదితమే.. స్టేషన్ ఘనాపూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ కు చెందిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఉండడంతో ఈ సారి ఎలాగైనా రఘునాథపల్లి మం డలానికి మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి దక్కుతుందని మండల కాంగ్రెస్ నాయకులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిధిలోని మండలాల ఓసీ, బీసీ నాయకులు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. చైర్మన్ పదవి కోసం జనగామ మండలం చెంచారపు కరుణాకర్ రెడ్డి, జనగామ పట్టణానికి చెందిన కంచె రాములు, రఘునాథపల్లి మం డలం నుంచి జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు, మాజీ జడ్పీటీసీ లింగాల జగదీష్ చందర్ రెడ్డి పోటీ పడుతున్నారు.

గతంలో మార్కెట్ చైర్మన్ పదవి పలు పర్యాయాలు జనగామ నియోజకవర్గానికి దక్కగా, వైస్ చైర్మన్ పదవితోనే స్టేషన్ ఘనాపూర్ నియోజకవర్గంలోని రఘునాథపల్లి, లింగాలఘణపురం మండలాలకు చెందిన నాయకులు సరిపెట్టుకోవాల్సి వచ్చేది. ఈ సారి ఎలాగైనా స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గానికి చైర్మన్ పదవి దక్కాల్సిన అవసరం ఉందని నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు - పట్టుబడుతున్నట్లు విశ్వసనీయ సమాచారం. స్టేషన్ ఘనాపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరితో పాటు జనగామ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకుల ఆశీస్సులు ఎవరికి లభిస్తాయో.. చైర్మన్ పదవి ఎవరికి దక్కుతుందోనని అందరు ఉత్కంఠంగా ఎదుర చూస్తున్నారు. జనగామ నియోజకవర్గం పరిధిలోని చేర్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గంను నాలుగు రోజుల క్రితమే నియమించడంతో.. జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీని సైతం రెండు..మూడు రోజులలో నియమించనున్నట్లు ప్రచారం జరుగుతుంది.



**--చైర్మన్ పదవి లింగాల జగదీష్ చందర్ రెడ్డికి దక్కేనా....?**

రఘునాథపల్లి మండలంలో సర్పంచ్ ఎన్నికలలో కాంగ్రెస్ బలపర్చిన అభ్యర్థులు అత్యధిక స్థానాలలో విజయం సాధించడానికి అంకిత భావంతో కృషి చేసిన జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు లింగాల జగదీష్ చందర్ రెడ్డికి ఈ సారి ఎలాగైనా జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా నియమించి ఆయనకు సముచిత స్థానం కల్పించాలని మండల కాంగ్రెస్ నాయకులు ముక్త కంఠంతో ఎమ్మెల్యే కడియం శ్రీహరికి విజ్ఞప్తి చేశారు. గతంలో ఎన్నడూ.. స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గం పరిధిలోని రఘునాథపల్లి, లింగాలఘణపురం మండలాలకు బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో గాని.... కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో గాని.. మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి దక్కిన దాఖలాలు ఇప్పటి వరకు లేవు...రెండు..మూడు పర్యాయాలు రఘునాథపల్లి మండలా నికి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పదవులు మాత్రమే దక్కాయి.. ప్రస్తుతం చైర్మన్ రేసులో ఉన్న రఘునాథపల్లి మండలం ఇ బ్రహీంపూర్ గ్రామానికి చెందిన లింగాల జగదీష్ చందర్ రెడ్డి 2006 నుండి 2011 వరకు రఘునాథపల్లి జడ్పీటీసీగా, 2014 నుండి 2017 వరకు ఉమ్మడి వరంగల్ జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడిగా, అలాగే 2017 నుండి ఇప్పటి వరకు జనగామ జిల్లాకాంగ్రెస్ ఉపాధ్యక్షుడిగా కొనసాగుతున్నాడు. గతంలో లింగాల జగదీష్ చందర్ రెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రేసులో ఉన్నప్పటికీ, చైర్మన్ పదవి రఘునాథపల్లికి చెందిన మారజోడు రాంబాబుకు దక్కడంతో అప్పటి నుండి ఇప్పటి వరకు ఆయన మారజోడు రాంబాబుతో కలిసి పని చేస్తూ మండలంలో కాంగ్రెస్ ను మరింత బలోపేతం చేయడంలో కీలక భూమిక పోషిస్తూ అందరివాడయ్యాడు... కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం అహర్నిషలు అంకిత భావంతో కృషి చేస్తున్న లింగాల జగదీష్ చందర్ రెడ్డికి జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ గా అవకాశం కల్పించి, నియోజకవర్గ పరిధిలోని రఘునా దపల్లి, లింగాలఘణపురం మండలాల ప్రజలకు సముచిత స్థానం కల్పించాలని ఎమ్మెల్యే కడియం శ్రీహరిని మండల కాంగ్రెస్ నాయకులతో పాటు మండల ప్రజలు కోరుతున్నారు.

# దళితులపై దాడులు ఆపకపోతే ప్రతిదాడులు తప్పవు

**• తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్..**



హనుమకొండ/భీమదేవరపల్లి/అక్టోబరు 04/అక్షరం న్యూస్:-

తెలంగాణలో దళిత సమాజంపై కుల దురహంకార దాడులు రోజురోజుకూ పెరుగుతున్నాయని తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్ ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలోని ఆదివారం ఆయన మాట్లాడుతూ దళితులపై దాడులను ఇకపై ఉపేక్షించేది లేదని బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఇటీవల నల్లగొండ జిల్లా చింతలపల్లి మండలం పీకే మల్లంపల్లిలో గ్రామసభ సందర్భంగా దళిత మహిళ, వీవోఏ గనిపెల్లి మాధవిపై మాజీ సర్పంచ్ అనుచరులు కొందరు కులం పేరుతో దూషిస్తూ దాడికి పాల్పడిన ఘటనను ఆయన ఖండించారు. అలాగే జనగామ జిల్లా స్టేషన్‌ఘన్‌పూర్ పరిధిలోని విశ్వనాథపురంలో గ్రామసభ తీర్మానం మేరకు మద్యపాన నిషేధాన్ని అమలు చేస్తూ అక్రమ మద్యం విక్రయాలను అడ్డుకున్న దళిత మహిళా సర్పంచ్‌పై దాడి చేయడం దారుణమన్నారు.యాదాద్రి భువనగిరి జిల్లా హన్మాపూర్‌లో వినాయక నిమజ్జనం సందర్భంగా డీజే ఆపరేటర్లుగా వెళ్లిన ఎస్సీ (మాదిగ) సామాజిక వర్గానికి చెందిన బండారి మనోజ్, బండారి జశ్వంత్‌లపై దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. వరుస ఘటనలు దళితులపై కొనసాగుతున్న వివక్షకు నిదర్శనమని పేర్కొన్నారు.

## నిందితులను అరెస్టు చేయాలి..

నల్లగొండ, జనగామ, భువనగిరి జిల్లాల్లో దళితులపై దాడులకు పాల్పడిన వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసులు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని ప్రకాష్ డిమాండ్ చేశారు. బాధితులకు రక్షణ కల్పించి. తగిన న్యాయం చేయాలన్నారు. సోషల్ మీడియా వేదికగా అంబేద్కర్ భావజాలం, అంబేద్కరిస్టులపై అసత్య ప్రచారం అవమానకర వ్యాఖ్యలు, ట్రోలింగ్‌కు పాల్పడితే చర్యలు తీసుకోవాలని కోరారు.ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలు పరస్పర విద్వేషాలకు స్వస్తి పలికి ఐక్యంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ వర్గాల ఐక్యతతోనే రాజ్యాధికార సాధన సాధ్యమవుతుందని అన్నారు. కులం పేరుతో దాడులకు పాల్పడి శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే దళిత సమాజం మౌనంగా ఉండబోదని స్పష్టం చేశారు.కార్యక్రమంలో జేఏసీ చైర్మన్ డ్యాగల సారయ్య, తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు తొందూరి ఎల్లయ్య, రాష్ట్ర కార్యదర్శి కండె సుధాకర్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు రేణిగుంట బిక్షపతి, అడ్వకేట్ తాళ్లపల్లి మధుకర్, పెట్టేం కుమారస్వామి, తాళ్లపల్లి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Telangana. Printed at SUPHALA AKSHARAM Printers,
RNI ref.no PRESS/2026/126/7878/00001375, e-mail: aksharamnewsts@gmail.com, Editor: SHAIK YACOOB PASHA, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609